1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శనివారం ఫిబ్రవరి 8, 2025

మున్సిపల్ కార్మికులకు వృత్తి పన్ను రద్దు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

మున్సిపాలిటీల పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాల్లో కోత విధిస్తున్న వృత్తి పన్నును రద్దు చేయాలని బీఆర్‌టీయు వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అధిక భాగంలో దళిత బహుజన కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనల నుంచి వృత్తి పన్ను పేరిట కోతలు విధించడం సరైందికాదన్నారు. నెలకు రూ.15 వేల నుంచి 20 వేల వేతనంతో పనిచేస్తున్న కార్మికుల వద్ద నుంచి నెల రూ.150 నుంచి 200ల చొప్పున వసూళ్లు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, గజ్జెల మహేందర్, అలువాల రాజు, మాదాసి ప్రవీణ్, పుట్టపాక రవీందర్, కొల్లూరి రంజిత్, గౌతం, పుష్ప, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



అధిక యూరియా వాడకంతో..

మొక్కజొన్నలో నష్టాలే ఎక్కువ

యాజమాన్యం, ఉద్యాన పంటల సాగుపై రైతులకు సదస్సు

నవతెలంగాణ-నెక్కొండ

ఇటీవల కాలంలో రైతులు మొక్కజొన్న పంటలలో మోతాదుకు మించి అధికంగా యూరియా వాడకంతో పంటకు నష్టాలే తప్ప ఎలాంటి లాభం, అధిక దిగుబడులు రావని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మండలంలోని కొత్త గ్రామంలో వైఎస్‌ఆర్ శాఖ ఆధ్వర్యంలో పత్తి పంటలో సమగ్ర యాజమాన్య, ఉద్యానవన పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ప్రత్తి పంటలో ఆధిక సాంద్రత విధానంలో పండించుకునే విధానం, రకాలు, ఆధిక దిగుబడి సాదించు పద్ధతులపై రైతులకు వివరించారు. పత్తి ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు వీరన్న మాట్లాడుతూ ప్రత్తి, మొక్కజొన్న పంటల్లో అధిక యూరియా వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీతలక్ష్మి మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ సాగు విధానం, ఎరువులు వాడే మాధ్యంపై రైతులకు వివరించారు. మెక్కజోన్నలో వచ్చే వేరుకుళ్లు, కాండం కుళ్లు నివారణకు ఉపమోగించి ట్రైకోడర్మా విరిడి తమారి విధానం వాడకంపై బీసీ ల్యాబ్ ఏడిఏ మాధవి రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈవోలు అరుణ్ రాజేష్, వసంత, రాజీవ్, పాల్గొన్నారు.



ట్రాఫిక్ సీఐ సీతారెడ్డిని సస్పెండ్ చేయాలి

- బేడ బూడిగ జంగం ఐక్యవేదిక డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

దళిత న్యాయవాది గంధం శివపై అకారణంగా దాడి చేసి గాయపరిచిన హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి, ఎస్సైలు యుగేందర్, పసియుద్దీన్ కానిస్టేబుల్ రమేష్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని బేడబూడిగ జంగం ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ వద్ద బేడ బూడిద జంగం ఐక్యవేదిక వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బేడ బూడిగ జంగం ఐక్యవేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ పత్రి రాజాపోషాలు మాట్లాడుతూ న్యాయవాది గంధం శివపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శివపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినప్పటికీ శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి తోపాటు ఇతర సిబ్బందిని సస్పెండ్ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు పత్రి సుభాష్, జడల జలపతి, గంధం పరమేశ్వర్,,పస్తం సతీష్, మధు, లోకేష్, సురేష్, సారమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ, సమ్మయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పుల్లూరి మధు నాన్నమ్మ పుల్లూరి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చిదురు కట్టయ్య (మెకానిక్) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే మండలం లోని చెరువుకొమ్ము తండాకు చెందిన మాలోతు రమేష్ తాత లాల్యఅదే గ్రామానికి చెందిన వాంకుడోత్ తిమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.



చెరువు శిఖం భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని చంద్రుగొండ గ్రామంలోని ఊరకుంట శిఖం భూమిని ఖబ్జా చేసి అందులో షెడ్లు నిర్మాణం చేసిన భూమిపై విచారణ, సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని చంద్రుగొండ గ్రామస్తులు కోరారు. చెరువు శిఖం భూమి కబ్జాపై ఆర్డీఓ కార్యాలయంలో గ్రామ రైతులు ఫిర్యాదు చేశారు. ఓ వ్యక్తి అక్రమంగా శిఖం భూమిని కబ్జా చేసి కుంటలోని నీరు వృథాగా బయటకు వెళ్లగొడుతూ రైతులకు, పశువులు నీళ్ల త్రాగడానికి నీళ్ల లేకుండా చేస్తున్నావని గ్రామస్థులు ప్రశ్నించగా బెదిరింపులకు పాల్ప డుతు న్నాడన్నారు. చెరువు శిఖం భూమిని తక్షణమే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి శిఖం భూమిని కాపాడాలని గ్రామస్తులు, రైతులు ఫిర్యాదు చేశారు.

నులిపురుగుల నివారణ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వరంగల్

ఎంజిఎం హాస్పిటల్(పీ.పీ. యూనిట్) అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో నులి పురుగుల నివారణపై అంగన్వాడి టీచర్లకు ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వ హించారు. ఎంజీఎం (పీపీ యూనిట్) ఇంచార్జ్ వైద్యా ధికారి డాక్టర్ మేరుగుయశస్విని జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం 10 ఫిబ్రవరి 2025 మాఅప్‌డే 17 ఫిబ్రవరి 2025న నిర్వహించ నున్నట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కు ఎమ్మెల్యేల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రమేష్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ముఖ్య నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



ఆరూరి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ


వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యం తో మతి చెందగా శుక్రవారం 5వ రోజు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమేష్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగు రజిత,ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టపురం ఏకాంతం,నాయకులు రంగు కుమార్, కాట్రోజ్ రాజు,కొయ్యడ రాజు, చల్ల వెంకన్న పాల్గొన్నారు.

మామిడిపై చీడ, పీడలతో

దిగుబడులు, ఎగుమతులపై తీవ్ర ప్రభావం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామిడిపై తేనె మంచు పురుగు, తామర పురుటు, బూడిద తెగులు దాడితో ఈ ఏడాది మామిడి దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి. మామిడిపై చీడ, పీడల దాడి పెరిగింది. దీంతో పూత, పిందె రాలిపోతుంది. పర్యావసానంగా మామిడి దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రభావం ఎగుమతులపై తీవ్రంగా పడే అవకాశముందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. గతంతో పోల్చితే దిగుబడులు జిల్లాలో గణనీయంగా తగ్గినట్లు ఉద్యాన శాఖాధికారులు చెబుతున్నారు. 2020-21నుండి జిల్లాలో మామిడికి, మిర్చికి థ్రిప్స్ సంక్రమించడం ప్రారంభమైందని, ఇది నేటికీ కొనసాగుతుండడంతో మామిడికి, మిర్చికి భారీ నష్టాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. జిల్లాలో 38వేల ఎకరాల మేరకు మామిడి తోటలున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 14వేల52 ఎకరాల్లో మామిడితోటలున్నాయి. జనగామ జిల్లాలో 8,886 ఎకరాలు, వరంగల్‌లో 6,727, హన్మకొండ జిల్లాలో 6,075, భూపాలపల్లి జిల్లాలో 1,566, ములుగు జిల్లాలో 454 ఎకరాల్లో మామిడిని తోటలున్నాయి. మామిడిలో ప్రధానంగా జిల్లాలో బంగినిపల్లి రకం మామిడినే రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. 99 శాతం బంగినిపల్లి రకాలే రైతులు సాగు చేస్తుండడం గమనార్హం. ఇవే కాకుండా తోతాపూరి, నీలం, చిన్న రసాలు, పెద్ద రసాలు, దశెరి, కేసరి తదితర రకాల తోటలు జిల్లాలో వున్నాయి. ఈసారి గతంలో ఎన్నడూ లేనివిధంగా చీడ, పీడలు పెద్ద ఎత్తున ఆశించడంతో దిగుబడిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



మామిడిపై చీడ, పీడల దాడి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మామిడిపై తేనెమంచు పురుగు దాడి తీవ్రంగా వుంది. చిన్న పురుగులు పూత దశలో ఆశించి పూతను నిలవకుండా చేస్తాయి. దీంతో పూత రాలిపోయి దిగుబడిని తీవ్రంగా తగ్గిస్తుంది. మామిడిని తామర పురుగులు పిందెకట్టు లేకుండా చేస్తాయి. దీంతో మామిడి పిందె దశలోనే రాలి పోవడం గణనీయంగా కనిపిస్తుంది. మామిడిపై ఈ తెగులు ఆశిస్తే మామిడి పూత దశలో పూత బూడిద వర్ణంగా మారి మొత్తం రాలి పోతుంది. దీంతో దిగుబడి గణ నీయంగా తగ్గుతుంది.

చీడ, పీడలున్నయ్..



మామిడిపై ఈసారి చీడ, పీడలున్నయని రైతులు చెబుతుండ్రు.. పూత, పిందె రాలుతుందని ఆందోళన పడుతున్నరు.. ఇదే జరిగితే దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. సహజంగానే మామిడి ఒక ఏడాది బాగా దిగుబడి వస్తే ఒక ఏడాది దిగుబడులు తగ్గుతాయి. మామిడి సాగు గణనీయంగా పెరుగుతుంది. కాని మామిడిపై థ్రిప్స్ సోకడంతో పూత, కాత రాలిపోయి దిగుబడులు తీవ్రంగా తగ్గుతున్నాయి. దిగుబడి తగ్గితే ఎగుమతులపై ప్రభావం వుంటుంది. గత ఏడాది 1మెట్రిక్ టన్నుకు రూ.30 నుండి రూ.50వేల ధర వుంది. ఈసారి దిగుబడిని బట్టి మార్కెటింగ్ వుంటుంది.

వెల్ది సాంబయ్య, పండ్ల వ్యాపారి

ఎగుమతులపై తీవ్ర ప్రభావం

వరంగల్ మార్కెట్ నుండి మామిడి పండ్లను ఉత్తర భారత దేశానికి పెద్ద ఎత్తున ఎగుమతి అవుతాయి. 2022ఏప్రిల్ మాసంలో వరంగల్ పండ్ల మార్కెట్‌లో మామిడి 1 మెట్రిక్ టన్నుకు రూ.80 వేల ధర పలికింది. నాటి నుండి వరుసగా ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. వరంగల్ పండ్ల మార్కెట్‌లో ఏప్రిల్ 10వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు మామిడి పండ్ల సీజన్ వుంటుంది. ఈ సీజన్‌లో వరంగల్ మార్కెట్ నుండి ఉత్తర్‌ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, నాగాలాండ్, నేపాల్ దేశానికి సైతం వరంగల్ మామిడి ఎగుమతి అవుతుంది. సీజన్‌లో వరంగల్ పండ్ల మార్కెట్‌కు రోజుకు 400-500 మెట్రిక్ టన్నుల మామిడి వస్తుంటుంది.

మెలకువలు పాటించాలి



మామిడిలో తేనెమంచు పురుగు, తామర పురుగు, బూడిద తెగులు కనిపిస్తుంది. మామిడి రైతులు యాజమాన్య పద్ధతుల్లో మెలకువలను పాటించాలి. తేనెమంచు పురుగు సోకితే మొగ్గ దశలోనే తయోమిథాక్సమ్ 0.3 మిల్లీలీటర్లు, 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. తామర పురుగులు (థ్రిప్స్) దాడి చేస్తే ఫిప్రోనిల్ 1.5 మిల్లీలీటర్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. బూడిద తెగులు సంక్రమిస్తే నీటిలో కరిగే గంధరకం 3 గ్రాములు లేక హెక్సాకోనోజోల్ 1 మిల్లీలీటర్ ఒక మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. అవసరాన్ని బట్టి 15 రోజుల తర్వాత మంచును మార్చి పిచికారి చేయాలి.

సీహెచ్ రాకేష్, ఉద్యాన శాఖాధికారి, హన్మకొండ

అమెరికా దుశ్చర్యలపై ప్రధాని మోడీ నోరు విప్పాలి

లబీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

నవతెలంగాణ-నర్సంపేట

అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంపు భారత విద్యార్థులపై అక్రమ వలసలు అంటూ చేసిన వాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలని మేరు భవన్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అధ్యతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకట్‌రెడ్డి మాట్లాడారు.విదేశీ ఉన్నత విద్య కోసం భారత దేశం అమెరికాతో స్నేహ సంబంధాలు కలిగి ఉందని ఇందుకు విరుద్ధంగా ట్రంపు వచ్చిన తర్వాత అక్రమ వలసలు అంటూ విద్యార్థులకు సంకెళ్లు వేస్తూ కక్ష సాధింపు చ్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నట్లు పేదలకు ఇండ్లు స్థలాలకు పట్టాలిచ్చి ఆదుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీ మాదిరిగానే కాంగ్రెస్ హామీ మిగిలిపోవద్దన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రెండో రాజధానిగా చేస్తామని కాలయాపన చేస్తుందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందనాయన్నారు. వెంటనే అభివృద్ధి కోసం ప్రణాళికాలను సిద్ధం చేయాలన్నారు. భూములు, ఇండ్ల స్థలాలకై పేదల పక్షాన పోరాడి విజయాలను సాధించిన ఘనత సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు పట్టాలివ్వాలన్నారు. ఇందుకోసం సీపీఐ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో పోరాటాలు చేపడుతామని తెలిపారు. అంతకు ముందు చాడా వెంకట్ రెడ్డి పట్టణంలోని మాధన్నపేట రోడ్డులోని సీపీఐ గుడిసెలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే బాష్మీ, పనస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేష్, దండు యాకయ్య, జిల్లా సమితి సభ్యులు పాలక కవిత, అయితే యాకోబు, మియాపురం గోవర్ధన్, ఎండీ.అక్బర్ పాషా, జన్ను రవి, చింతకింది కుమారస్వామి, భానోతు వీరు నాయక్, గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, వడ్లకొండ స్వామి, మమత, శైలజ, ఉపేంద్ర పాల్గొన్నారు.



నర్సిరెడ్డి నామినేషన్‌కు బయలుదేరిన యుటిఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేయగా ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లాకు చెందిన యుటిఎఫ్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాదరావు మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నర్సిరెడ్డి మరోసారి ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ వరంగల్ జిల్లా కోశాధికారి ఎస్ఏ రావూఫ్ జిల్లా కార్యదర్శులు రమేష్, శ్రీనివాస్, రవీందర్, కరుణాకర్ నాయకులు శ్రీనివాస్ రఘు రామయ్య, రేణుక, చంద్రశేఖర్, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ ప్రభాకర్, ఉపేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ నుంచి 'బిల్లా' సస్పెండ్

నవతెలంగాణ-రాయపర్తి

బిఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని దుబ్బ తండాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ అంతర్గత విషయాలను బహిర్గతం చేయడం, పార్టీ విధానంలో క్రమశిక్షణగా లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి సుధీర్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు వివరించారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే సస్పెండ్ చేసినట్లు చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, చిన్నాల రాజబాబు, భాషబోయిన సుధాకర్, మధుకర్ రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని జేతురాంతండా, రావులతండా నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి వారిక కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధిని, చేసిన సేవను గుర్తించుకొని బీఆర్ఎస్ పార్టీలో పలువురు కార్యకర్తలు చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతకుల రంగారెడ్డి, లేతకుల మధుకర్‌రెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, నేతవత్ కిషన్, గుగులోత్ రవి, శ్రీధర్, మన్సూర్, సంతోష్, రవి, సుమన్, రమేష్, వీర్, రవి తదితరులు పాల్గొన్నారు.





ముందుంది ముసళ్ల పండగ : బిల్లా

- ఎర్రబెల్లి అవినీతి బండారం బయటపెడతా..

నవతెలంగాణ-రాయపర్తి

బీఆర్ఎస్ పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన నన్ను అవమానాలకు గురి చేసిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ముందుంది ముసళ్ల పండగ అని బిల్లా సుధీర్‌రెడ్డి అభివర్ణించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే బిల్లా కుటుంబం అనేది జగమెరిగిన సత్యం అన్నారు. స్వర్గీయ బిల్లా సంజీవరెడ్డి 40సంవత్సరాలు సర్పంచ్‌గా పని చేశారు, అతని వారసుడిగా నేను గత 25ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశా అని తెలిపారు. నాడు ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్యవర్తులతో మభ్యపెట్టి ముసలి కన్నీరు కార్చినట్లుగా వ్యవహరిస్తే నమ్మి బీఆర్ఎస్ పార్టీలో చేరాను అని చెప్పారు. తదుపరి ప్రతి ఎలక్షన్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసమే అహర్నిశలు కృషి చేశా అన్నారు. వర్తమాన కాలంలో గులాం గిరి నాయకుల మాటలు విని నన్ను సస్పెండ్ చేయడం హాస్యాస్పదం అన్నారు. గత మూడు రోజుల క్రితమే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు స్వయంగా ఎర్రబెల్లి దయాకర్‌రావుకే చెప్పడం జరిగింది.. రెండు రోజులు గడిచిన తర్వాత నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రెస్ మీట్ పెట్టడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. గతంలో ఎర్రబెల్లి విజయం కోసం జంగ రాఘవరెడ్డినే ఎదిరించ ఇప్పుడు నమ్మించి మోసం చేయడం, వెన్నుపోటు పొడవడం, అవినీతికి పర్యాయపదమైన ఎర్రబెల్లి దయాకర్‌రావు బాగోతం జనాల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నా అని తెలిపారు. బిల్లాతో పాటు 35సంవత్సరాలుగా ఎర్రబెల్లి దయాకర్‌రావు విజయాల కోసం పాటుపడిన రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, 2021 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారుడు ఇల్లంద మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ నాయిమ్, మండల నాయకుడు పోగులకొండ వేణు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



బీసీలు బలపడుతుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ కుట్రలు

మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా బలపడుతుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ముల్కనూర్‌లో నూతన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేరోజు చేసిన సర్వేలో బీసీలు 51శాతం ఉన్నారని చెబుతున్నారని మండిపడ్డారు. ఆ సర్వేను శాసనసభలోగానీ, ప్రజల మధ్య ఏనాడు ప్రవేశపెట్టలేదన్నారు.బీసీలకు ఏనాడు సరియైన పదవులు ఇవ్వని బీఆర్ఎస్ బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. బీసీలకు బీసీ బంద్ అంటూ కొంతకాలం ప్రకటించారే తప్ప ఏ ఒక్క పథకం బీసీలకు చేసింది లేదన్నారు. సంక్షేమ పథకాల్లో బీసీలు హక్కుదారులు అంటే బీసీ నాయకుడు ఈటల రాజేందర్‌ను వెళ్లగొట్టిన పార్టీ బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. పేదలు చదువుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వకుండా దాటవేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సబ్ కమిటీ ద్వారా మాజీ న్యాయమూర్తిచే నివేదిక తయారు చేయించామన్నారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని వెల్లడించారు. అనంతరం కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీసీలకు సంతృప్తికరంగా లేని కుల గణన

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

నవతెలంగాణ-భీమదేవరపల్లి



రాష్ట్ర ప్రభుత్వం చేయించిన కుల గణన బీసీలకు సంతృప్తికరంగా లేదని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. రాజకీయాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటున్నా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత చేసి నిరూపించుకోవాలన్నారు. బీసీల విషయంలో గతంలో చేసిన సర్వేకంటే తక్కువగా ఉన్నారని చూపడం బాధాకరమన్నారు. కుల గణన విషయంలో ప్రభుత్వం పున పరిశీలించాలన్నారు. గతంలోని కొందరు ముస్లింలతో కలిపి 58శాతం ఉంటే ప్రస్తుతం 53శాతం అని తెలుపడం పారదర్శకంగా లేదని తెలుస్తుందన్నారు. ముల్కనూరు పెద్దమ్మతల్లి దేవాలయానికి హాల్ నిర్మించుకోవడానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, నాయకులు పల్లెబోయిన అశోక్, మాడుగుల అశోక్, శనిగరపు సదానందం, దార్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరి స్వచ్ఛంద సేవలు అభినందనీయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సిరి స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ బాల సముద్రంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులుగా డాక్టర్ పాలడుగుల సురేందర్, స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ సిరి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ పరికి సుధాకర్, ఎండీ పాషా, రాజారాం మహిళలు తదితరులు పాల్గొని శిక్షణ పొందిన అభ్యర్థులందరికీ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమం టీచర్ మేఘన, సరిత రజిత తదితరులు మహిళలు పాల్గొన్నారు.

హోంగార్డుకు సీపీ సత్కారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డ్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోంగార్డు సుదర్శన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ శుక్రవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాల వెతలు

4నెలలుగా జీతాలు లేక దుర్భర జీవితం

నవతెలంగాణ-నడికూడ

జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయితీ, ఎంపీడీఓ కార్యాలయాల్లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 51మంది కంప్యూటర్ ఆపరేటర్లకు జీపీ ఎంపీడీవో కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు ఒక్కొక్కరికి రూ. 22750 చొప్పున వేతనాలు చెల్లిస్తుండగా, నాలుగు ఐదు నెలలుగా సుమారు రూ.లక్ష నుంచి రూ.లక్ష 20వేల వేతనాలు చెల్లించక పోవడంతో అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని నడికూడ ఎంపీడీవో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్లు ఎండీ ఆసిఫ్, సాగర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

'అలుగుబెల్లి' నామినేషన్‌కు తరలి వెళ్లిన కార్యకర్తలు

నవతెలంగాణ-సుబేదారి



నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తూ శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నామినేషన్‌కు తరలి వెళ్లిన వారిలో. హన్మకొండ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు సత్యనారాయణ, లక్ష్మయ్య శ్రీరామ్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వరంగల్ సిహెచ్ రవీందర్ రాజు, తాటకాయల కుమార్, పెండెం రాజు, సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు అజ్మీరా రాజారాం, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, రమేష్, రవీందర్, లింగారావు, మోజెస్ చంద్రయ్య, పాక శ్రీనివాస్, గుండు కర్ణాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, రేణుక తదితరులు ఉన్నారు .

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-దామెర

నేడు రెండవ శనివారం దామర మండల కేంద్రంలోని 33/11కేవీ దామెర సబ్‌స్టేషన్‌లో నెలవారి విద్యుత్ మరమ్మతులు చేస్తున్నందున ఉదయ 9గంటల నుండి 11గంటల వరకు దామెర సబ్‌స్టేషన్ పరిధిలో గల దామెర, ఓగులాపూర్, దమ్మన్నపేట్, ముస్త్యాలపల్లి, తక్కళ్లపాడు, లాదెళ్ల, వెంకటాపూర్, సింగరాజుపల్లి గ్రామాల గృహ వాణిజ్య వ్యవసాయ పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని దామెర విద్యుత్ ఏఈ గుర్రం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.


68వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విలియం కేరి విద్యార్థి

నవతెలంగాణ - హనుమకొండ చౌరస్తా



ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో హన్మకొండ లోని విలియం కేరీ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి పాశికంటి హేమచంద్ర తెలంగాణ తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనపరిచాడు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానం లో నిలిచి పసిడి పతకాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. విద్యార్థిని పాఠశాల ఇన్చార్జ్ కె.విద్యాకర్ అభినందించి మొదటి స్థానంలో నిలిచిన జట్టులో మన పాఠశాల విద్యార్థి ఉన్నందుకు చాల గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరూ వారిలో ఉన్న ప్రతిభను సద్వినియోగం చేసుకోవాలని అలాగే చదువు తో పాటు క్రీడలలో కూడ రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కే.దేవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పోతుల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మరమ్మత్తులకు నోచుకోని ఎస్సారెస్పీ కెనాల్



- ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు
- చెత్తాచెదారంతో దుర్వాసన, దోమల బెడద
- కట్టపై దారి మూసుకుపోయేలా ముండ్ల పొదలు
- పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామం ఇండ్ల మధ్యలో నుంచి ఎస్సారెస్పీ కెనాల్ ఉంది. ప్రతి సంవత్సరం కెనాల్‌లో పేరుకుపోయిన చెత్త, కెనాల్ ఇరువైపులా పెరిగిన చెట్లపొదలు తొలగిస్తూ మరమ్మత్తులు చేసేవారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు కెనాల్‌లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోవడం వల్ల కెనాల్‌లో నీరు విడుదల చేస్తే పై నుండి వచ్చిన చెత్తాచెదారం ఆగి దుర్వాసన వెదజల్లుతూ దోమల బెడద పెరిగి గ్రామస్తులు అనారోగ్య బారిన పడుతున్నారు. కెనాల్ ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి రైతులు, ప్రజలు నడవకుండా అల్లుకుపోయాయి. గ్రామస్తులు ఈ విషయాన్ని ఎస్సారెస్పీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెనాల్‌లో కొద్దిపాటి నీరు వచ్చినా కెనాల్‌లో పెరిగిన పిచ్చి మొక్కల వలన నీరు సాఫీగా వెళ్లకుండా వాటర్ ఫ్లో పెరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కెనాల్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని, కెనాల్‌కు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కెనాల్‌లో ఏపుగా పెరిన పిచ్చి మొక్కలు

తాంపు సాయి కృష్ణ (గ్రామస్తుడు)



కెనాల్ లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చెత్త చెదారం ఉండడంతో నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుంది. ఈ విషయమై ఎస్సారెస్పీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కెనాల్‌లోని చెట్లను తొలగించి, కెనాల్‌కు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలి.

కెనాల్‌లో చెత్తాచెదారం పేరుకుపోయింది :

కుసుమ రామకృష్ణ (గ్రామస్తుడు)



మా ఇంటి పక్కనే ఎస్సారెస్పీ కెనాల్ ఉంది. కెనాల్‌లో పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగి చెత్తచెదారంతో నిండిపోవడంతో నీరు వచ్చి తగ్గిన ప్రతిసారి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమల బెడద పెరగడంతో పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారు. కెనాల్‌లోని పిచ్చి మొక్కలన్ని తొలగించి వాటర్ నిల్వ ఉండకుండా చూడాలి.

ఈజీఎస్ పనుల ద్వారా కెనాల్‌ను శుభ్రపరుస్తాం

ఎస్సారెస్పీ ఏఈ రంజిత్

ఎస్సారెస్పీ కెనాల్‌లో చెత్తాచెదారం పేరుకు పోయి, పిచ్చి మొక్కల వల్ల వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతు న్నామని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకో చ్చారు. ఈ సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీలో మాట్లాడి ఈజీఎస్ పనుల ద్వారా కెనాల్‌ను శుభ్రపరిచేందుకు కృషి చేస్తా.

విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికే సాంస్కృతిక ప్రదర్శన

సినీ దర్శకులు అట్లూరి వెంకీ

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికే సాంస్కృతిక కార్యక్రమ ప్రదర్శనలు అని అట్లూరి వెంకట్ అన్నారు. శుక్రవారం వరంగల్ కిట్స్ కళాశాలలో సంస్కృతి-25పై సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించనున్నట్టుకళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సినీ దర్శకులు అట్లూరి వెంకీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ, రెండు రోజుల సాంస్కృతిక ఉత్సవాల్లో వారి భవిష్యత్తును నిర్ణయించే అంశాలకు ఇది ఒక గొప్ప అవకాశమని అని అన్నారు. ప్రఖ్యాత సినీ దర్శకుడవ్వాలనేది తన ఆశయం, లక్ష్మన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఛేదించే వరకు అంకితమైన కృషితో ఆత్మగౌరవానికి కట్టుబడి ఉండండాలని చూచించారు. తన దర్శకత్వంలో లక్కీ భాస్కర్, గ్నపకం, ఇట్స్ మై లవ్ స్టోరీ, కేరింత, తొలిప్రేమ, స్నేహగీతం, సర్, మిస్టర్ మజ్ను వంటి పది సినిమాలు వచ్చాయి. విద్యార్థులు పాల్గొనడం చాలా ఉత్సాహభరితమైన మార్గం, యువ వర్ధమాన ఇంజనీర్‌లలో చాలా జోష్‌ను సృష్టించిందని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సంగీతం వినడం, పుస్తక పఠనం, తెలుగు సాహిత్యంపై దష్టి పెట్టడం, చారిత్రక సినిమాలు చూడటం వంటి అభిరుచులను అలవర్చుకోవాలన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘంలో నాయకత్వ, నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, విద్యార్థులు సాంస్కృతిక వైవిధ్య ప్రపంచానికి రవాణా చేయబడతారని సంస్కృతి హామీ ఇస్తుంది, అక్కడ వారు విభిన్న సంప్రదాయాలు, వంటకాలు మరియు జీవనశైలి యొక్క గొప్పతనాన్ని అనుభవిస్తారన్నారు. కార్యక్రమంలో కిట్స్ పాలకమండలి సభ్యులు ఇ.వెంకట్రామ్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి,ప్రొఫెసర్ ఎం. శ్రీలత, ప్రొఫెసర్, యం. నర్సింహారావు,కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్ఓ, డాక్టర్ డి.ప్రభాకరాచారి,పి.రక్షిత్, హెచ్.గౌరీ జాహ్నవి, ఎం సాకేత్ కిరిల్ ప్రవర్ష, ఆసిఫ్ అబూబకర్, నయన, మరియం యాస్మీన్, సుఫియాన్, వనలక్ష్మి, అనిరుధ్ , రియాన్, శశి, రాహుల్, రిషిత్, స్నేహ, స్నేహాంకిత,విద్యార్థి ప్రతినిధులు, అధ్యాపక సభ్యులు, సిబ్బంది, 3000 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

కళాశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేయూ రిజిస్ట్రార్

నవతెలంగాణ-సుబేదారి



కాకతీయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా ఇటీవల అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం శుక్రవారం ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు కాలేజీలో నిర్వహించే కార్యక్రమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ట్స్, సోషల్ సైన్స్,కామర్స్ సైన్స్ విభాగాల అధిపతులు వారి విభాగాలలో ఉన్న సమస్యలను రిజిస్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పార్ట్ టైం, కాంట్రాక్ట్ (ఒప్పంద) అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని, విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో నిర్వహించే డిపార్ట్మెంటల్ కమిటీలలో ఆర్ట్స్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా సభ్యులుగా చేర్చాలని రిజిస్ట్రార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే కార్యక్రమాలను ముఖ్యంగా విద్యాబోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ, ఉద్యోగుల కొరత, తదితరాంశాలను రిజిస్ట్రార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సమస్యలను తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని, తన పరిధిలో లేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం ఎంబీఏ విభాగం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఇటీవల పెద్దపల్లిలో నెహ్రూ యువక కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు రిజిస్టర్ సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. అనంతరం రిజిస్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం

మాల జేఏసీ మండల కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-ఆత్మకూరు

మాలలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని మాలల జేఏసీ ఆత్మకూరు మండల కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మండలంలోని నీరుకుల్ల గ్రామంలో మాల జెఏసి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనువాదులు, వారి తాబేదారు అయిన మంద కృష్ణ ఒత్తిడులకు భయపడి ఎస్సీ కులాల్లో చిచ్చు పెట్టి ప్రకరణ 341ను పార్లమెంట్‌లో సవరించకుండా బిజెపి పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేయకుండా కేవలం బీజేపేతర రాష్ట్రాలలోనే వర్గీకరణ చేయడం ముమ్మాటికీ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అని అన్నారు. రాజ్యాంగాన్ని సవరించి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. . రాజ్యాంగాన్ని సవరించే అధికారం కేవలం పార్లమెంట్‌కే ఉందని,రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రాతిపదికన వర్గీకరణ చేస్తుందని ప్రశ్నించారు. వర్గీకరణను వెనక్కి తీసుకోకుంటే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మాలలంతా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.వైస్ చైర్మన్ వంగేటి రవికుమార్ మాట్లాడుతూ మాలలను నమ్మించి కాంగ్రెస్ తడిగుడ్డతో గొంతు కోసిందని, రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తీరుతామని అన్నారు. ఈ నెల 14న మాలలు తల పెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ కన్వీనర్ న్యాతకాని వనయా మాట్లాడుతూ మంద కృష్ణ బ్లాక్ మెయిల్‌కి భయపడి వర్గీకరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని, వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కిన్నెర రాజు, న్యాతకాని శంకర్, మేడ రామస్వామి, న్యాతకాని సారయ్య, తుప్పరి విద్యాసాగర్, వంగే టి బాలరాజు, జెమిని, తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ సంగీత నత్య కళాశాల స్వర్ణోత్సవాలు

ముఖ్య అతిథిగా హాజరైన హన్మకొండ జిల్లా కలెక్టర్

కళాకారులతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆపించిన ప్రావిణ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు. హైదరాబాద్‌కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు. స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్‌కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీత అభిమానులను అలరింపజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందనలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నత్య కళాశాల ప్రిన్సిపల్ నాడ్గొడ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష, హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతో పాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

విలేకరులు ఎలాంటి భూకబ్జాలు చేయలేదు

యూట్యూబ్ వార్తలకు సీపీఐకి సంబంధం లేదు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్

నవతెలంగాణ-ధర్మసాగర్



ధర్మసాగర్ మండల విలేకరులపై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని యూట్యూబ్‌లో వచ్చిన వార్తకు సీపీఐ పార్టీకి సంబంధం లేదని, యూట్యూబ్‌లో మాట్లాడిన వ్యక్తి చిలుక రాజేంద్రప్రసాద్ తమ పార్టీ కాదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ సీపీఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎల్లేష్ హాజరై మాట్లాడుతూ యూట్యూబ్ ఛానల్‌లో విలేకరులు ప్రభుత్వ భూమి కబ్జా చేశారని మాట్లాడిన వ్యక్తి చిలుక రాజేందర్ ప్రసాద్ తమ పార్టీ కాదని, ఎలాంటి భూ కబ్జా జరగలేదని, ప్రభుత్వ అధికారులే భూమిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. మండల విలేకరులకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని కోరారు. గురువారం నాడు సర్వే 1058 మండల అధికారులు ప్రభుత్వ భూమికి సరిహద్దులు పెట్టిన విషయంలో విలేఖరులే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, ఏ ప్రింట్ మీడియా గానీ, ఎలక్ట్రానిక్ మీడియాలోగాని సీపీఐ పార్టీగా తాము చెప్పలేదన్నారు.10 59 సర్వే నెంబర్‌లో భూమిని ప్రైవేటు వ్యక్తి తమ పార్టీ సీనియర్ నాయకులపై కేసులు పెట్టారని,వారిలో సిపిఐ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య , కుమ్మరి అంకుష్, చిలుక దేవదాస్ ఉన్నారని, వారిపై కేసులు కూడా నమోదయ్యాయని గుర్తు చేశారు. చివరకు తీర్పు పేదల పక్షాన వచ్చిందని, ఆ భూమిలో పేదలకు పంచాలని, లేకుంటే పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, చిలక బాబు, చిలుక దేవదాస్, సిపిఐ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య, వల్లెపు సారయ్య, సాయిపేట కొమురయ్య, పల్లపు వెంకటయ్య కొట్టే లింగయ్య పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామిని దర్శించుకున్న 'దుబాసి' దంపతులు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ల గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో దుబాసి మానస-నవీన్ దంపతులు శుక్రవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ నెల 8న శ్రీదేవి-భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరపనున్న నేపథ్యంలో స్వామివారిని దర్శించుకున్నారు.శనివారం కన్నుల పండుగగా జరిగే చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని దుబాసి మానస నవీన్ దంపతులు కోరారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా హాజరయ్యే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి దేవాలయాన్ని దర్శించుకున్న నాయకులు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్‌లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనపరెడ్డి సురేందర్‌రెడ్డి వేరువేరుగా దర్శించుకున్నారు. పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపనలో భాగంగా గ్రామ మహిళలు సందర్శకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆర్డీవో తనిఖీ

నవతెలంగాణ-దామెర



మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆర్డిఓ నారాయణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనాలు విద్యార్థులకు అందించాలన్నారు.వసతి గృహ పరిసరాలను వంట గదులను తరగతి గదులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఆర్ఐ సంపత్, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలో భారీగా నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుబడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని నుండి బొలెరో వాహనంలో నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు తరిస్తున్నారన్న సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ శంకర్ మరో ఇద్దరు కానిస్టేబులు పెట్రోల్ పంపు వద్ద తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా వస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా భారీ సంఖ్యలో గుట్కా, అంబర్ ప్యాకెట్లు లభించగా స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.7,92, 600 ఉంటుందని, నిందితులను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

తాడ్వాయి వాసికి కవితా పురస్కారం

నవతెలంగాణ -తాడ్వాయి



తాడ్వాయి (నర్సింగాపూర్) మండల కేంద్రానికి చెందిన ధార శ్రీకాంత్ చేసిన "గెలుపు" కవితకు జాతీయ స్థాయి పోటీల్లో పురస్కారం లభించింది. రాష్ట్రంలోని సాహితీ సమస్త అక్షరాలతో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో క షి అనే అంశంపై జాతీయ కవితల పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీకాంత్ రాసిన "కవిత, గెలుపు" అనే కవితా పురస్కారానికి ఎంపికవగా ఈ నెల 9న ఖమ్మంలో జరిగే జెడ్పీ మీటింగ్ సమావేశాల్లో పురస్కారాన్ని అందించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. తన రచనలు, గుర్తించి పురస్కారం ఇచ్చిన సాహితీ కళా సమితికి యువ కవి ధారా శ్రీకాంత్ క తజ్ఞతలు తెలిపారు.





అంగరంగ వైభవంగా...

కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం

- ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పరిశీలన







నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో మహా కుంభభిషేక పూజలు మహా కుంభాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ఆలయ అర్చకులు, వివిధ వేద పండితులు, అచ్చులాపూర్ నుంచి వచ్చిన పండితులు, ఈఓ మహేశ్ దంపతులు నడుమ కుంభాభిషేక పూజలు మొదలయ్యాయి. గోదావరికి వెళ్లి నీరు తెచ్చి వివిధ పూజలు చేసి మహాకుంభాభిషేకం పూజలు ప్రారంభించారు. కాళేశ్వర దేవస్థానంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. 9వ తేదీన మహా కుంభాభిషేకం ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రద్దీకి తగినట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 9వ తేదీ ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనాల గోదావరి ఘాట్ వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కేటాయించిన పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలకు వాహనాలను మళ్లించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు 70మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారి, ఎంపీడీఓ, ఎంపీవో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. 4 సెక్టార్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పర్యవేక్షణకు నలుగురు ఎంపీవోలను నియమించామని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తరలింపుకు 2 ట్రాక్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని, ప్రధాన కూడళ్లల్లో మంచినీటి సరఫరా చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటు చేసి మందులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్ లోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో బెడ్లు కేటాయించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పర్యవేక్షణ చేపట్టామన్నారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద స్నాన ఘట్టాలు పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం





కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రాంతం దాటి భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 9న ఆలయ ప్రధాన ద్వారం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

200 మందితో భారీ బందోబస్తు మహాదేవపూర్ : సీఐ

నవతెలంగాణ మహదేవపూర్

శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు జరగనున్న మహా కుంభాభిషేకం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుమారు 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు శుక్రవారం తెలిపారు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలతోపాటు 200మంది భారీ బందోబస్తుతో మూడు రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్టు సీఐ తెలిపారు

పేద ప్రజలకే ప్రభుత్వం పెద్దపీట : మంత్రి సీతక్క

నవతెలంగాణ-మంగపేట



సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తూ పేద ప్రజలకు పెద్దపీట వేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలానికి వచ్చిన సీతక్క బోరునరసాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని గ్రామపంచాయతీ ఎన్నికలపై కార్యకర్తల అభిప్రాయాలను గ్రామాల వారిగా అడిగి తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుంటే ఓర్చుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలుతోనే వారి విమర్శలకు సమాధానం చెబుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ఎంతమందికి ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, రోడ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీకే ప్రజలను ఓటు అడుగే హక్కు ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఉపాధి, విద్య, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్, బీజేపీలు పని కట్టుకుని విషం కక్కుతున్నాయని ఆరోపించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేసి రిజర్వేషన్ ప్రకటించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని వెల్లడించారు. 14 సంవత్సరాలుగా మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదని ఒకవేళ జరిగితే ఈ ప్రాంత ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుండి కమిటీలు వేసుకొని ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సర్పంచులను. ఎంపీటీసీలను జెడ్పీటీసీలను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇరుస వడ్ల వెంకన్న స్థానిక నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు హిదాయతుల్లా, అయ్యోరి యానయ్య, మురుకుట్ల నరేందర్, గుమ్మడి సోమయ్య సిద్ధ బత్తుల జగదీష్, కర్రీ నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి సిహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు



వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి సిహెచ్ మహేందర్ జి కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించి పీఓ, ఏపిఓల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందన్నారు. డిక్లరేషన్ పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతి భద్రతలు, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించొద్దని, ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ(ఏఆర్ఓ) వెంకటేష్, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, సూపరింటెండెంట్ శివ కుమార్, ఎన్నికల శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో విస్తృతంగా ఉచిత వైద్య సేవలు

- డిప్యూటీ డీఎంహెచ్ఓ కోరం క్రాంతికుమార్

నవతెలంగాణ -తాడ్వాయి



ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించడానికి కల్యాణ మండపంలో వైద్యులు నిరంతర వైద్య సేవలందిస్తున్నారు. శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించారు. జ్వరపీడితులకు, డయేరియా, డిహైడ్రేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ మినీ జాతరకు ముందస్తుగానే ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. క్రానిక్ సమస్యలు ఏమైనా ఉంటే 108 ద్వారా జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో కార్మిక, కర్షక, శ్రామిక ప్రజలకు తీవ్ర అన్యాయం

- వ్యకాసా రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా ఉందని, అది దేశ అభివృద్ధికి శాపంగా ఉండనుందని, ఈ బడ్జెట్‌లో కార్మిక కర్షక, శ్రామిక ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా భూమి పెంచుతూ కూలీ పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాసా) రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తృత సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆధీనంలో భూమిని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పంచితే ఒక్కొక్క కుటుంబానికి 5 ఎకరాల భూమి వస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు ఇవ్వాల్సిన పని లేదన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు విపరీతంగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో ఆహార సరుకుల ధరలు మరింతగా పెరిగాయన్నారు. ఉపాధి, నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. విభజన హామీలను పరిష్కరించే చర్యలు తీసుకోలేదని, ఇది మోసపూరితం అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా మరోసారి మోసగించిందన్నారు. బీమా రంగంలో ఎఫ్‌డీఐలను 74శాతం నుంచి 10 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమేనని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం సహకరిస్తామని బడ్జెట్‌లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలెం చిన్న రాజేందర్, జిల్లా నాయకులు గట్టు శంకర్, రాజలింగు, కోడం శంకర్, ఆర్ రమా, అశోక్, రాజమణి, వావిళ్ళ రమ, తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన తప్పనిసరి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

మోటర్ వెహికిల్ చట్టం, విద్యాహక్కు చట్ట పై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రం లోని సాధన హై స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం, విద్యాహక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టాలు, బాలకర్మికుల చట్టాలు, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఉపాధ్యాయులు ఇ శంకరయ్య, బి ప్రణీత్, ఎం వేంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా ఫ్రూట్ ఫారం సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ ఫ్రూట్ ఫారం గ్రామంలో పూజారి వీసం సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా జరిగింది. డప్పు డోలు వాయిద్యాల మధ్య శివశక్తుల పూనకాలతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ జాతరను నిర్వహించారు. ఫ్రూట్ ఫారం దేవుడు సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాతరకు ఒక ప్రత్యేకత ఉంది. అంతు చిక్కని వ్యాధులు పిల్లలు కాని దంపతులకు పూజారి వీసం సమ్మయ్య ఆయుర్వేదికవైద్యం అద్భుతంగా పనిచేస్తుందనే పేరుంది. 30 సంవత్సరాలకు పైగా రెండేండ్లకోసారి ఫిబ్రవరిలో జరుగుతుండగా ప్రచారం పొంది జనాకర్షణగా నిలుస్తోంది. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముఖ్య జంపాయతోపాటు పలువురు రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఆవిర్భావ సమితి అధ్యక్షుడు ముంజల బిక్షపతి, స్థానిక నాయకులు, అధికారులు జాతరను సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది శివసత్తులు వారి ప్రాముఖ్యతను ప్రాధాన్యతను చాటుతూ వచ్చిన భక్తులకు వారి వారి సమస్యలను తీర్చేలా సూచనలు చేశారు. ఫ్రూట్ ఫారం గ్రామం జనసంద్రంగా మారింది. తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం తదితర అంశాల్లో చల్వాయి గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి సిబ్బం దితో కలిసి పర్యవేక్షించారు.

నిర్భయంగా ప్రమాదాలు ఎదుర్కోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, ఎన్‌డీఆర్ఎఫ్ టెన్త్ బెటాలియన్
- టీం కమాండర్ సుశాంత్ కుమార్ బేరా

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్



నిర్భయంగా ప్రమాదాలను ఎదుర్కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, టెన్త్ బెటాలియన్ టీం కమాండర్ సుశాంత్‌కుమార్ బేరా తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాల మేరకు జాతీయ విపత్తు ప్రతిస్పందన టీం కమాండర్ సుశాంత్ కుమార్ బేరా నేతృత్వంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు అగ్ని ప్రమాదలు సంభవించినప్పుడు చేయాల్సిన తక్షణ కర్తవ్యాలను ప్రథమ చికిత్స సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... విద్యార్థులకు అత్యవసర సమయాలలో తెలివిగా వ్యవహరించి ప్రాణనాష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయవచ్చునని తెలిపారు. ఆటలాడే సమయంలో విద్యార్థులకు ప్రమాదం జరిగితే తోటి విద్యార్థులు తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్‌కు తరలించాలని. గుండెపోటు వచ్చిన బాతుడికి సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాన్ని కాపాడొచ్చన్నారు. టీం కమాండర్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు, గృహిణులకు ఎన్‌డిఆర్ఎఫ్ టీం ద్వారా మెడికల్ ఎమర్జెన్సీ, అగ్నిప్రమాదలు,వరదలు, ప్రక తి వైపరీత్యాలు సంభవించినప్పుడు పరిసర ప్రాంతాల్లోని వస్తువులను ఉపయోగించి ప్రాణ నష్టాన్ని కొంతమేర తగ్గించవచ్చునని తెలిపారు. అనంతరం మాక్ డ్రిల్ ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే 353 మహాదేవపూర్ టు సిరివంచ రోడ్ సర్వే

నవతెలంగాణ-మహదేవపూర

మహాదేవపూర్ నుండి నేషనల్ హైవే 353సి సిరివంచ, కన్నెపల్లి గ్రామాలలో శుక్రవారం ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించారు. భూపాలపల్లి ఆర్డీవో రవి సందర్శించి సర్వే ప్రక్రియను పరిశీలించి సూచనలు చేశారు. తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డీటీ కృష్ణ, జాతీయ రహదారి అధికారులు కిరణ్‌కుమార్(డీఈ), ప్రమోద్ (ఏఈఈ), సర్వేయర్ రాజారమేష్, సర్వే బ ృందం, గిర్దావర్ జగన్‌మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం

- అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్
- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ వసూళ్లు, సహజ సంపదను దోచుకొని అప్పుల తెలంగాణగా మార్చారే తప్పా అభివృద్ధి చేసింది శూన్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మంత్రిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని, స్థాయిని మించి విమర్శలు చేస్తే ఉరుకునేది లేదన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో బీఆర్ఎస్ నాయకులు అందినకాడికి దోచుకున్నట్లు ఆరోపించారు. ఇందుకు నిదర్శనం ఓసిపి బ్లాక్-1లో కోల్పోయిన కాపురం ఇండ్లకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పిస్తామని ఒక్కొక్క నిర్వాసితుని నుంచి రూ.1లక్ష, గృహలక్ష్మీ పథకం కింద ఇండ్లు ఇప్పిస్తామని రూ.20వేల నుంచి రూ.30 వేలు, దళితబంధు రూ.10లక్షలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి వద్ద రూ.1లక్ష వరకు అక్రమ వసూళ్లు చేశారని అన్నారు. నేటికి బాధితులు వసూళ్లు చేసిన నాయకుల ఇండ్ల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా,ఐదేళ్లు జెడ్పి చైర్మన్‌గా పదేళ్లలో మూడు బ్రిడ్జిలు నిర్మాణం చేస్తేనే అభివృద్ధి చేసినట్లా? అని అన్నారు. బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఫారెస్ట్ అధికారులకు చెల్లించాల్సిన రూ.5కోట్లు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. తమ నాయకుడు మంథని నియోజకవర్గం అభివృద్ధికి శాశ్వత ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు అడవిలో రోడ్డు వేసే బాధ్యత తమ నాయకుడు తీసుకున్నట్టు చెప్పారు. తాడిచెర్లలో సైతం రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్స్ కార్యక్రమాలు త్వరలో ప్రారంభం కానున్నటు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసం ఎంత పాకులాడిన రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం క్రాంతి, తాడిచెర్ల, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య వెంకటస్వామి యాదవ్, రాజునాయక్, నాయకులు పాల్గొన్నారు.



భూక్య జంపన్న సందర్శన

నవతెలంగాణ - ములుగు

గోవిందరావుపేట మండలం ఫ్రూట్‌ఫారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మినీ మేడారం సమ్మక్క సారమ్మల జాతరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్, జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న హాజరై పూజారి దేవుడు సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కులు చెల్లించుకున్నారు. వారిని దేవుడు సమ్మయ్య సన్మానించారు. లకావత్ నరసింహనాయక్, మండల అధ్యక్షులు నాం పూర్ణచందర్, చల్వాయి అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, సీనియర్ నాయకులు బొడిగా రఘువీర్, ఏనుగుల సాంబశివ రావు, టి రాజు, గుండారపు రాజు, విక్రమ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం ఫిబ్రవరి 08, 2025 www.navatelangana.com

రాష్ట్రస్థాయి పోటీలకు పల్లగుట్ట క్రీడాకారులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన బండి వెంకటేష్ , దార వివేక్, కుంచాల కార్తీక్, రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపికైనట్లు బుధవారం జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ బాధ్యులు ఎన్‌సీ భగత్, కొండా రవిలు ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 31వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ ఇనిస్టిట్యూట్ మైదానంలో జిల్లా స్థాయి సీనియర్ పురుషులు, మహిళల సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి క్రీడాకారులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈనెల వరంగల్ జిల్లా బొల్లికుంటలోని వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్లో జరిగే 11వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభను కనబరిచాలి: ఎస్సై లింగారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాలకుర్తి ఎస్సై మేకల లింగారెడ్డి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో గల విద్యార్థినిలకు వాలీబాల్ నెట్‌ను బహుకరించారు. ఈసందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని నింపుతాయన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందించడం పట్ల ఎస్సై లింగారెడ్డిని పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన్‌తో పాటు విద్యార్థినిలు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, అక్షేష పాల్గొన్నారు.

10న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి



• రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 10వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా, సభను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉందని విమర్శించారు. ప్రజాధనాన్ని పేదల దగ్గర నుండి దోచిపెట్టి పెద్దలకు కట్టబెట్టే బడ్జెట్‌గా ఉందన్నారు. విద్యా, వైద్యం ఉపాధి, మహిళా సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని, పేద మధ్యతరగతి వర్గాల పైన పన్నుల భారం అధికంగా వేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పైన సవతీ తల్లి ప్రేమ చూపించడం కరెక్ట్ కాదని తెలియజేశారు. ఇందిరాపార్క్ వద్ద 10వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఈకార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, సీఐటీయూ జిల్లా నాయకులు జోగు ప్రకాష్, వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొత్కనూరి ఉపేందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధర్మభిక్షం, సందీప్‌కుమార్, సుమ, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఇంజ ఎల్లయ్య, నాయకులు మేడ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలో.. కలెక్టర్ వెంటనే స్పందించాలి

• 15వ రోజుకు చేరుకున్న దీక్షలు

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు చేరిపోతల యాకస్వామి డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్‌పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు శుక్రవారం 15వ రోజు కులవివక్షత జనగామ డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు జేరిపోతుల యాక స్వామి ప్రారంభించారు. ఈ దీక్షలో చింతల బాబు, మేడ నరసింహులు, ఉప్పరి వేణు, నరసయ్య, రమేష్, కంతి ఆంజనేయులు, మగ్రమ్, సతీష, వనేజా తదితరులు కూర్చున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన గామ పట్టణం నుండి ఈ దారి కుండా అధికంగా దళితులు మైనార్టీలు, మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ వెళుతుంటారని చెప్పారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించకుంటే పేదలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎంపీలు స్పందించాలని కోరారు. లేకుంటే ఈవిషయంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బూడిది ప్రశాంత్, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



• లంబాడి బంజారా నాయకులు

నవతెలంగాణ-జనగామ

లంబాడీ గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ, లంబాడి బంజారా నాయకులు లక్ష్మీ నారాయణ నాయక్, అజ్మీర స్వామి నాయక్, మూడ్ లక్ష్మణ్‌నాయక్, భూక్య చందునాయక్ వాంకుడోతు అనితలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిద్దార్థ పారామెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి నాయకుల జిల్లా కమిటీల కార్య నిర్వాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో లంబాడి గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక ముఖ్యమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవీ ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి తక్షణమే ఒక ఎకరం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. సేవలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని అన్ని శాఖలలో పనిచేస్తున్న లంబాడి బంజారా ఉద్యోగస్తు లందరికీ పూర్తిస్థాయి సెలవును కేటాయిస్తూ క్యాలెండర్ ఇయర్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు.

• నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక..

సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణనాయక్, వైస్ చైర్మన్‌గా అజ్మీర స్వామినాయక్, గౌరవ సలహా దారులుగా మూడ్ లక్ష్మణ్‌నాయక్, గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శిగా రెండో వార్డు మాజీ కౌన్సిలర్ వాంకుడోతు అనిత, కోశాధికారిగా ధరావత్ శంకర్ నాయక్ యూత్ అధ్యక్షులుగా కొర్ర రాజేందర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ బాలాజీ నాయక్, లకావత్ నరేష్‌నాయక్, ధరావత్ రమేష్ నాయక్, బానోతు జితేందర్‌నాయక్, భూక్యా కోటనాయక్, బానోతు మహేందర్‌నాయక్, బానోత హరిలాల్‌నాయక్, ధర్మ భిక్షంనాయక్, నాగేందర్‌నాయక్, దస్రు నాయక్, నవీన్ నాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

• ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తిచేయాలి

• ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదు

• కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్





ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి ఆయన పాధి హామీ పనులు, నర్సరీలపై ఏపీఓలు, సీవోలు, ఈసీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను నాణ్యతతో చేయించాలని, ఈ నెల 15లోగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని దినాలతో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని రోజుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. నర్సరీలలో విత్తనాలు నాటాలని, వాటికి నిత్యం నీటిని అందిస్తూ మొక్కలను పెంచాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బోరు బావులు, కాక్ పిట్స్, మురుగు కాలువల వ్యవస్థ, తదితరాలపై ఉపాధి హామీ పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఈసమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

• సమయానుగుణంగా కార్యాలయానికి హాజరు కావాలి

• 30 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ

కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల సమాచార పౌరసంబంధాల శాఖ, విద్యా శాఖ, ఉద్యాన వన శాఖ, పంచాయతీ శాఖ, మత్స్య శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, పట్టణ ప్రణాళిక శాఖ, సహకార శాఖ, చేనేత, జౌళి శాఖ, వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ, ఖజానా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిష్టర్ల లను క్షుణ్ణంగా పరిశీలించి, హాజరు రిజిష్టర్లలోలోని ఆయా శాఖల సిబ్బంది పేర్లను చదువుతూ వచ్చారా? లేదా? అని తెలుసుకున్నారు. మొత్తం ఎంత మంది సిబ్బంది? అలాగే కార్యాలయానికి రాని వారి గురించి ఆరా తీశారు. ఈనేపథ్యంలో సమయపాలనను తప్పనిసరిగా అనుసరించాలని, సిబ్బంది కదలికల రిజిస్టర్‌ను నిర్వహించాలని, హాజరు రిజిష్టర్లను సక్రమంగా అమలు చేయాలని, సెలవు లేఖ ఖచ్చితంగా ఇవ్వాలని, సమయానికి కార్యాలయానికి వచ్చి హాజరు రిజిష్టర్లలో మొదట సంతకం చేయాలని, నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా మెలగాలని, కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అదే విధంగా సమాచారం లేకుండా, సమయపాలన పాటించకుండా ఆయాశాఖల నుంచి మొత్తం (30) మంది గైర్హాజరయ్యారని, కార్యాలయానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవోను ఆదేశించారు. ఈతనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చివరి ఎకరా వరకు దేవాదుల సాగునీరు అందించడమే లక్ష్యం



• ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోకుండా చివరి ఎకరా వరకు దేవాదుల వరద కాలువ నుండి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రణాళికను సిద్ధం చేశానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శాతాపురంలో దేవాదుల ఉపకాలువను సందర్శించి పరిశీలించారు. ఉప కాలువలకు అడ్డంగా బండ రాయి ఉండడంతో చెరువుల్లోకి సాగు నీరు తక్కువగా వస్తుందని, కాలువల్లో చెట్లు మొలిచాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉపకాలువల మధ్య ఉన్న బండరాయిని తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. 6 ఎల్ కెనాల్ ద్వారా శాతాపురం, తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం, విసునూరు, వల్మిడి, ముత్తారం గ్రామాల్లోని సుమారు 10 చెరువులకు సాగునీరు అందుతుందని, చెరువులను నింపేందుకే సత్వర చర్యలు చేపట్టుచున్నామని తెలిపారు. రైతులు సాగుచేసిన పంటలకు సాగునీరు అందించేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. 6 ఎల్ కెనాల్ పై రైతులకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే విధంగా తాత్కాలిక కల్వర్టు పనులు చేపడుతామని తెలిపారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సాగునీటి సమస్యలు ఉంటే రైతులు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బండిపెళ్లి మనమ్మ, మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్‌లు మారుజోడు సంతోష్, బానోతు కిషన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుసిరబోయిన కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసులాది యాకయ్య, నాయకులు ఏలూరి యాకన్న, తోడేటి చిన్న యాదయ్య, బొందుగుల కొండయ్య, కంచర్ల అన్నమయ్య, ఐలేని సంపత్, ఐలేని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా అశోక్ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామానికి చెందిన దారం అశోక్‌ను ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆదేశానుసారం శుక్రవారం లింగాలఘనపురం మండల అధ్యక్ష పదవికి ఒకే ఒక నామినేషన్ దారం అశోక్ వేయడం జరిగింది. దారం అశోక్ ధ్రువీకరిస్తూ ఎన్నికల అధికారి గన్ను నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు పడకంటి రవీందర్, సభ్యులు సరాబు ఆంజనేయులు, తుమ్మలపల్లి సోమేశ్వర్, గట్టు వెంకన్న మండల సభ్యులు, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

• మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన మారేడుపాక వేణు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ల సిరినందన, శ్రీహర్షిణిలు ఉన్నారు. చిరుప్రాయంలో తండ్రిని కోల్పోయి దీనస్థితిలో ఉన్న మృతుని కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్ పొన్న రజితరాజేష్, సత్తు అనిల్, గాండ్ల సతీష్‌ల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో గ్రామస్థుల సహకారంతో ఆర్థిక సాయం చేసి, చిన్న కూతురి పేరిట పేరిట రూ. 58 వేల రెండు వందలు సుకన్య యోజన కింద పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. ఈకార్యక్రమంలో దోమల ప్రభాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవారెడ్డి, పోగుల సుధాకర్ పటేల్, మాజీ సర్పంచ్ హిమ బిందు, ఇల్లందుల ప్రతాప్, రంగు ఎల్లయ్య, సొన్నాయిల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పొదుపు పథకం

• ఈనెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ చేనేత అభయహస్త పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకాన్ని రెండు సంవత్సరముల కాల వ్యవధికి పున:ప్రారంభం చేసినట్లు చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి చౌడేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. సహకార రంగం, సహకారేతర రంగంలో ఉన్నటువంటి చేనేత కార్మికులు, సంబంధిత రంగుల అద్దకం, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ చేసే అనుబంధ కార్మికులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. కార్మికులు (18) సంవత్సరాలు పైబడి కనీసం 50 శాతం చేనేత వృత్తి నుంచి ఆదాయం పొంది ఉండాలి. ఇందులో భాగంగా ప్రతి చేనేత కార్మికుడు ప్రతి నెల తాను సంపాదించిన వేతనం నుంచి 8 శాతం ఆర్‌డీ-1 జమ చేసుకోవాలి. తరువాత ప్రభుత్వం నుంచి వచ్చే 16 శాతం వేతనాలను సంబంధిత ఆర్‌డీ-2ఖాతాకు జమ చేయబడును. అర్హత కలిగిన చేనేత కార్మికుల కళాకారులు, అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈనెల 15 లోగా సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ జనగామ కార్యాలయానికి సమర్పించాలని పేర్కొన్నారు.

కాలువల్లో బండరాళ్లను అడ్డుగా వేయరాదు

• దేవాదుల డీఈ శేషగిరిరావు

నవతెలంగాణ-పాలకుర్తి



దేవాదుల ప్రధాన వరద కాలువల్లో ప్రవహించే నీటి ప్రవాహానికి అడ్డుగా మట్టి పోయరాదని, బండరాళ్లను వేయకూడదని దేవాదుల డీఈ శేషగిరిరావు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని శాతాపురం, మైలారం గ్రామాల మధ్య వరద కాలువల్లో వేసిన మట్టిని జేసీబీ సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా డీఈ శేషగిరిరావు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటలకు సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సాగునీటికి రైతులందరూ సమానమేనని, ప్రతి రైతు పంటను కాపాడుకునేందుకు సాగునీరు అవసరమన్నారు. కాలువలకు అడ్డుగా మట్టి పోసి, బండరాళ్లను వేస్తే దిగువ రైతులకు సాగునీరు అందే పరిస్థితి లేదని వివరించారు. రైతులందరూ సహకరించాలని సూచించారు. కాలువలకు అడ్డంగా మట్టి పోస్తే ఎప్పటికప్పుడు తొలగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

• ఎస్సారెస్పీ కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

రవి సీజన్‌లో రైతులు వేసిన వరి పంటకు సాగునీరు అందివ్వడమే ప్రభుత్వ సంకల్పమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామం వద్ద 4ఎల్, 7ఎల్ కెనాల్ కాలువలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు సాగు నీరు సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలువల నిర్వహణలో ఉన్న లోపాలను త్వరగా సరి చేయాలని, తద్వారా రైతులకు సాగు నీరు నిరంతరాయంగా అందేలా చూడాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారులు సమర్థవంతంగా పని చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు సమస్యలు ఉత్పన్నమయితే తన దృష్టికి తీసుకురావచ్చని వాటిని పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, పార్టీ శ్రేణులు, రైతులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

నవాబుపేట రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం:

మండలంలోని నవాబుపేట గ్రామంలో ఉన్న మినీ రిజర్వాయర్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





హన్సికను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి


మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్-శిరీష దంపతుల కుమార్తె హన్సిక నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి చిన్నారి హన్సికను ఆశీర్వదించారు. మండల కేంద్రంలోగల శుభంగార్డెన్ లో దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన గట్టు బాబురావు కుమారుడి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్, నాయకులు పెనుగొండ రమేష్, ఎండీ సలీం, ఐలేష్ యాదవ్, కామారం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు విద్యపై దృష్టి పెట్టాలి

• సైబర్ మోసగాళ్లకు మోసపోకూడదు

• సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థినిలు సైబర్ మోసగాళ్లకు మోసపోకుండా విద్యపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరు నుండి పదవ తరగతి చదివే విద్యార్థినిలకు పోలీస్, విద్య, వైద్య శాఖలు సంయుక్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, స్వప్నలతో కలిసి సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు స్మార్ట్ ఫోన్ల వాడకానికి స్వస్తి పలకాలన్నారు. స్మార్ట్ ఫోన్ల వాడకంతో ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ లలో చేసే చాటింగ్‌లతో మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సైబర్ మోసగాళ్ల మోసాలకు విద్యార్థినిలు మోసపోయి జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటిపై నివారణ చర్యలు చేపట్టి విద్యపై దృష్టి పెట్టినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదిగే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ జిల్లా రాజేందర్, సీహెచ్‌వో రమణమ్మ పీహెచ్‌ఎం లిల్లీ దేబోరా, హెచ్ వీ ఇంద్రాణి, ఏఎన్ఎం గడపురం స్రవంతితో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com



రైతులకు సాగునీటి కష్టాలు..!

- అండగా ఉంటాం..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్‌

రైతులకు సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి.. పంటలను కాపాడుకునేది ఎలా అంటూ మండలంలోని కర్కాల గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సాగునీటి కష్టాలను చూసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ రావు శుక్రవారం గ్రామంలో పర్యటించి రైతులకు సాగునీటి కష్టాలు తీర్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే ఎస్సారెస్పీ కాలువ నీరు అందక ఆకేరు, పాలేరు వాగుల్లో నీరు లేక వాగుపై ఆధారపడ్డ రైతు నీరు లేక అడుగంటిపోయి పంటలను ఇంకా రెండు నెలల పాటు ఏవిధంగా కాపాడుకోవాలి, వ్యవసాయం కోసం పంట కోసం పెట్టిన ఖర్చు వస్తుందా రాదా.. నష్టాలపాలు చేస్తుందా అనే సందిగ్ధంలో ఉన్న రైతు ఎస్‌ఆర్‌ఎస్‌ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొంటున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కర్కాల గ్రామ రైతుల విషయం తెలుసుకొని బయన్న వాగు పంట పొలాలు పరిశీలించి ఎస్సారెస్పీ అధికారులకు ఫోన్‌ చేసి సాగునీరు అందించాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు రెండు రోజుల్లో పంట పొలాలకు సాగునీరు అందిస్తామని అధికారులు తెల్పడంతో రైతులు ఆనందంలో తేలియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు మాజీ జడ్పీటీసీ మంగళ పెల్లి శ్రీనివాసు, కొండ వెంకన్న, షేక్‌ అంకుషా, రామిని శ్రీనివాస్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- విద్యాశాఖాధికారి డాక్టర్‌ రవీందర్‌ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్‌



ఈ విద్యా సంవత్సరంలో పదవతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని డీఈవో ఎ.రవీందర్‌ రెడ్డి కోరారు. విద్యాశాఖపై ప్రధానోపాధ్యాయులు, ప్రోగ్రాం ఆఫీసర్స్‌, ఎంఈఓలతో జూమ్‌ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌ మొదటి అంతస్తులోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఈఓ లతో విద్యా శాఖ ప్రోగ్రాం అధికారులతో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని, ఐఎఫ్‌టీ ప్యానల్స్‌ని పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అభ్యసనలో మహబూబాబాద్‌ జిల్లా ముందంజలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కోర్స్‌ కో-ఆర్డినేటర్‌గా మైదానం చంద్రశేఖర్‌ ఆజాద్‌ క్వాలిటీ కో-ఆర్డినేటర్‌ అప్పారావు డిస్టిక్‌ సైన్స్‌ ఆఫీసర్‌లు వ్యవహరించారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ..

- స్టేట్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ పబ్లిక్‌ హెల్త్‌ వెల్ఫేర్‌ డాక్టర్‌ రవీందర్‌నాయక్‌

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) శుక్రవారం స్టేట్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ పబ్లిక్‌ హెల్త్‌ వెల్ఫేర్‌ డాక్టర్‌ రవీందర్‌నాయక్‌ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా డీఎంహెచ్‌వో మురళీధర్‌కు ఆదేశించారు. అనంతరం పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున్న ప్రజలకు సోదరీ భావంగా ఉండాలన్నారు. సమయపాలన పాటించాలని ఆరోగ్య సిబ్బంది, ఆశ, ఏఎన్‌ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో సీజనల్‌ వ్యాధుల పట్ల గ్రామాలలో హెల్త్‌ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్య రక్షణను కాపాడాలన్నారు. అనంతరం ఇనుగుర్తి గ్రామానికి రావడం ఆనందంగా ఉందని ఇక్కడి వాలీబాల్‌ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్‌ మురళీధర్‌, సూపర్‌వైజర్లు, ఆశా, ఏఎన్‌ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చమ్మబాయి ఆలయ నిర్మాణం ..

- అక్కకు ఆలయాన్ని నిర్మించి అనుబంధాన్ని చాటుకున్న సోదరులు
- రూ.20 లక్షలతో దేవుని ఆలయంలా గుడి నిర్మాణం
- నేడు ఘనంగా ఆలయ పునఃప్రతిష్టాపన

నవతెలంగాణ-మరిపెడ



సోదరి అచ్చమ్మబాయికి సోదరులు ఆలయం నిర్మించి తోడపుట్టిన అనుబంధాన్ని చాటుకున్నారు. దేవత ఆలయంలా నిర్మించిన గుడిలో అక్క విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసంఘటన మహబూబాబాద్‌ జిల్లా మరిపెడ మండలం బీచారాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. కథనం ప్రకారం.. జర్పులతండాకు చెందిన జర్పుల బాలు - లక్ష్మీ దంపతులకు 5 సంతానంలో ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కాగా వారి సంతానంలోని అచ్చమ్మబాయి అనే పెద్ద కుమార్తె అనారోగ్యం క్షీణించి 20 ఏళ్ల క్రితం మృతి చెందింది. మృతి చెందిన బిడ్డ తల్లితండ్రుల కలలోకి రావడంతో పాటు ఆమెపై ఉన్న మమకారంతో తండా శివారులో ముందుగా చిన్న ఆలయం నిర్మించి కుటుంబ సభ్యులు నిత్యం పూజలు చేసేవారు. అనంతరం ఆమె ఇద్దరు సోదరులు రంగానాయక్‌, మోహన్‌యక్‌ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. సోదరిని దేవతగా పూజిస్తున్న వారు అనుకున్నట్లుగా రూ.20 లక్షలతో దేవుని ఆలయంలా గుడిని నిర్మించి అచ్చమ్మబాయి విగ్రహాన్ని వేదపండితులు మధ్య ప్రతిష్టించారు. 20 ఏళ్ల క్రితం చనిపోయిన సోదరికి ఇంత పెద్ద ఆలయం నిర్మించి ఆమెను దేవతలా కొలుస్తున్న సోదరులను చూసి రక్త సంబంధం ఎప్పటికి విడదీయరానిదని గుర్తుగా ఈగుడి నిలుస్తుందని పలువురు అభివర్ణించారు.

మాజీ చైర్మన్‌ ప్రత్యేక పూజలు

మండలంలోని బీచరాజుపల్లి గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్‌ గుడిపూడి నవీన్‌, తండాపెద్దలు ఆలయ ప్రతిష్టామహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రు, బిక్కు, రామారావు, రామకృష్ణ, శంకర్‌, రామ్‌. కిషన్‌. సురేష్‌, హేమ. ఉపేందర్‌రెడ్డి, రాములు, సంతోష్‌, సురేష్‌, ప్రకాష్‌, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గార్ల:

నేడు పోచారం విద్యుత్‌ సబ్‌-స్టేషన్‌ లో మరమ్మత్తు పనుల కారణంగా సబ్‌ స్టేషన్‌ పరిధిలో పలు గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 9 గంటలకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఈ మహేందర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సత్యనారాయణ పురం విద్యుత్‌ సబ్‌ స్టేషన్‌ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బొడ్రాయి వార్షికోత్సవ పోస్టర్‌ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్‌



మహబూబాబాద్‌ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ దేవత బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్‌ భూక్యా మురళీనాయక్‌ శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్‌ మాట్లాడుతూ ఈనెల 12వ.తేదీన జరిగే బొడ్రాయి ఉత్సవానికి పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిత్యం మానుకోట ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అందరి ఐక్యతతో ముందుకెళ్లే విధంగా ఆశీస్సులు అందజేస్తున్న బొడ్రాయి తల్లి సర్వ శ్రేష్టశుభప్రదమన్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈఉత్సవంలో పాల్గొని తల్లి ఆశీస్సులు అందుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు మదన్‌ లోయ, పిల్లి సుధాకర్‌, ఎడ్ల రమేష్‌, ఆకుల హరిప్రసాద్‌, శంతన్‌ రామరాజు, గోనె శ్యామ్‌, పద్మం ప్రవీణ్‌, సిరిపురం వీరన్న, జంగాల నరసింహారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో.. విద్యార్థులు అస్వస్థత..!







- గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స..
- పరామర్శించిన ఎమ్మెల్యే మురళీనాయక్‌,
- మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని దామరవంచ గ్రామంలోని తెలంగాణ ట్రైబల్‌ వెల్ఫేర్‌ రెసిడెన్షియల్‌ పాఠశాలలోని నలుగురు విద్యార్థులు బొబ్బెర్లు తిని అస్వస్థకు గురైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గిరిజన పాఠశాలలో గురువారం సాయంకాలం పాఠశాలలోని సుమారు 500 మందికి పైగా విద్యార్థులకు స్నాక్స్‌లో భాగంగా బొబ్బెర్లను మెనూ ప్రకారం అందజేశారు. కాని పాఠశాల విద్యార్థులకు కడుపు ఉబ్బి అదే రాత్రి కొందరికి విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పాఠశాలలో ఎఎన్‌ఎం ద్వారా చికిత్స అందేశారు. తదుపరి శుక్రవారం తెల్లవారుజామున అస్వస్థకు గురైన పాఠశాల విద్యార్థులు యాకూబ్‌, రాహుల్‌, సాయిప్రసాద్‌, అనిల్‌లను గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యచికిత్సలు అందించారు.

- విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్‌ మురళీనాయక్‌

స్వయంగా వృత్తిని చాటుకున్న ఎమ్మెల్యే

దామరవంచ గిరిజన గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకున్న మహబూబాబాద్‌ ఎమ్మెల్యే డాక్టర్‌ మురళీనాయక్‌ విద్యార్థులను పరామర్శించారు. స్వయంగా సెతస్కోప్‌ పట్టుకుని విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వృత్తి ధర్మాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు వైద్యం అందించాలని, వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని తెలిపారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని అధికారులు, సిబ్బంది విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్‌చంద్రారెడ్డి, జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్‌ పార్టీ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, మహబూబాబాద్‌ జిల్లా కాంగ్రెస్‌ పార్టీ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు నాయక్‌, గూడూరు మండల కాంగ్రెస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ బీరం శ్రీపాల్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌ వైస్‌చైర్మన్‌ ఎడ్ల నరేష్‌రెడ్డి, గూడూరు మండల యూత్‌ కాంగ్రెస్‌ అధ్యక్షులు బొల్లికొండ మధు, మహబూబాబాద్‌ జిల్లా యూత్‌ కాంగ్రెస్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ చంటి స్వామి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- మాజీ ఎంపీ, ఎమ్మెల్యేల పరామర్శ..

దామరవంచ గిరిజన గురుకుల పాఠశాలలోని విద్యార్థులు అస్వస్థకు గురై మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతుండగా మహబూబాబాద్‌ బీఆర్‌ఎస్‌ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ పార్లమెంట్‌ సభ్యురాలు మాలోతు కవిత, మహబూబాబాద్‌ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. విద్యార్థుల బాగోగులను తెలుసుకున్నారు. తదుపరి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో ఏదో ఒక చోట రోజు గిరిజన, పలు సంక్షేమ హాస్టళ్లలో సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, తీవ్రస్థాయిలో మాజీ ఎంపీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్‌ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తక్షణమే గిరిజన గురుకుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కవిత సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని శంకర్‌ నాయక్‌ విమర్శించారు. టిఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి, వైస్‌ ఎంపీపీలు, ఆరవీరన్న, బోడ కిషన్‌, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్‌, స్థానిక బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

మెసేంజర్ల సమస్యలు పరిష్కరించాలి

- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్‌:

మెసేంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వేం నరేందర్‌రెడ్డికి మెసేంజర్స్‌ యూనియన్‌ రాష్ట్ర బాధ్యులు వినతిపత్రం అందచేశారు. కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసేంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి, రాష్ట్ర బాధ్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సొంత గ్రామం అర్పణపల్లి ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు. మెసేంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్వీస్‌ను రెగ్యులరైజ్‌ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీలో పని చేస్తూ చాలీచాలని జీతాలతో కాలం



వెళ్లదీస్తున్న మెసేంజర్లకు వేతన సవరణలో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈమేరకు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మెసేంజర్లు రాష్ట్ర వ్యాప్తంగా 467 మంది తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్‌ను గుర్తిస్తా మన్నారు. అదేవిధంగా వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించడానికి కృషి చేస్తామని, రెగ్యులరైజ్‌ చేయుటకు సీఎంకి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలిపారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ముఖ్యనాయకులు



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్‌ కేసముద్రానికి రూ. 50 లక్షలు, పిటిరి వాగు నుండి లచమ్మ గేట్‌ వరకు రూ.2 కోట్లతో రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ సంకపల్లి నారాయణరెడ్డి, వేముల శ్రీనివాస్‌ రెడ్డి, కనుకుల రాంబాబు, గ్రామ పెద్దలు పోలపల్లి చెన్నారెడ్డి, సట్ల నరసయ్య, కొప్పుల వెంకట్‌రెడ్డి, కదిరే చక్రపాణి, బుర్ర నాగిరెడ్డి, పోలేపల్లి యాకూబ్‌ రెడ్డి, కొలిపాక బాబు, కమటం సురేందర్‌, పోలపల్లి సంజీవరెడ్డి, కాటం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

ఇంటిగ్రేటెడ్‌ హాస్టల్‌ కేజీబీవీ పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

- అడిషనల్‌ కలెక్టర్‌ లెనిన్‌ వత్సల్‌ టొప్పో

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్‌ మున్సిపల్‌ పరిధిలోని ఇంటిగ్రేటెడ్‌ హాస్టల్‌, కేజీబీవీ పాఠశాలలను శుక్రవారం అడిషనల్‌ కలెక్టర్‌ లెనిన్‌ వత్సల్‌టొప్పో ఆర్డీవో గణేష్‌, ఎమ్మార్వో శ్రీనివాస్‌, మున్సిపల్‌ కమిషనర్‌ శాంతికుమార్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటిగ్రేటెడ్‌ హాస్టళ్లలో గదులు శుభ్రంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఇద్దరు వార్డెన్లు సమావేశం ఉందని వెళ్లడంతో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గదులు శుభ్రంగా లేకపోవడంతో హాస్టల్‌ వార్డెన్లకు షోకాజ్‌ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను తనిఖీ



చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని, కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పలు గదులు దుర్వాసన రావడంతో మందలించారు. ఆహార నియమాలు, పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్‌ ఎంత ఉందని అడిగారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్‌ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌ మేనేజర్‌ కట్టాస్వామి, కేజీబీవీ ప్రిన్సిపాల్‌ శైలజ,హెల్త్‌ అసిస్టెంట్‌ రాజు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ దేవేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నర్సింగ్‌ హోం తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్‌ పరిధిలోని బాలాజీ నర్సింగ్‌ హోంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్‌ మురళీధర్‌ శుక్రవారం తనిఖీ చేశారు. బుధవారం కంటయపాలెం గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలుడు సిద్ధార్థ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గుర్తించి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్‌ సుధీర్‌రెడ్డి, డాక్టర్‌ సారంగం, జిల్లా మాస్‌ మీడియా అధికారి కొప్పు ప్రసాద్‌, కెవి రాజులు పాల్గొని ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు, నర్సింగ్‌ స్టాఫ్‌, సిబ్బంది వివరాలు, రిజిష్టర్‌, హాస్పిటల్‌లో ఉండాల్సిన వసతుల గురించి తెలుసుకున్నారు. బాలుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ జ్వలిత, డాక్టర్‌ మీరాజ్‌లు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ- మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో ఆరులైన పేదలందరికీ వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, వృత్తిదారుల పెన్షన్లు తక్షణమే మంజూరు చేసి పేదలని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్‌ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు ఫిబ్రవరి 7న మరిపెడ మండలం తాళ్లవకల్లు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం రాజన్న మాట్లాడారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కలం చర్ల ఐలయ్య, మల్లయ్య నాగమ్మ, వీరమ్మ, గంగమ్మ, లచ్చమ్మ, రాములమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని దామరవంచ గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశా లలను గూడూరు ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరావు పరిశీలించారు. పాఠ శాలకు చెందిన నలుగురు విద్యార్థులు వాంతులు, విరోచనాలతో అసవస్థతకు గురికాగా గూడూరు కమ్యూనిటీ హెల్త్‌ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అధికార బృందం పాఠశాలను తనిఖీ చేసింది అక్కడి పరిసరాల పరిస్థితి క్షుణ్ణంగా పరిశీలించింది. ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణలు భద్రత గదిలో విద్యార్థులకు అందించవలసిన పలు మెనూ సంబంధించిన ఆహార నిల్వలను పరిశీలించారు.

ఫర్టిలైజర్‌ షాపుల్లో.. ఆకస్మిక తనిఖీలు..

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని పెద్దవంగర, అవుతాపురం, పోచంపల్లి గ్రామాల్లో ఏడీఏ విజయ్‌చంద్ర మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామినాయక్‌లతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ఫర్టలైజర్‌ షాపులను శుక్రవారం ఆకస్మి కంగా తనిఖీ చేసి, పలు రికార్డులను, స్టాక్‌ రిజిష్టర్లను పరిశీలించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ పురుగు మందుల నాణ్యతను పరిశీలించి, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఈ-పాస్‌ మిషన్‌ ద్వారానే ఎరువుల విక్రయాలు కొనసా గించాలన్నారు. ఏఈవోలు అందుబాటులో ఉండి, రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలన్నారు.



ఎస్టీ రిజర్వేషన్‌ జిల్లా జనాభా ప్రాతిపదికన కల్పించాలి

- టీజీ టీటీఎఫ్‌ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్‌ లక్ష్మణ్‌నాయక్‌

నవతెలంగాణ-బయ్యారం:

ఎస్టీ రిజర్వేషన్‌ జిల్లా జనాభా ప్రాతిపదికన కల్పించాలని టీజీ టీటీఎఫ్‌ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్‌ లక్ష్మణ్‌ నాయక్‌ అన్నారు. టీజీ టీటీఎఫ్‌ జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం రవీందర్‌ నాయక్‌ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్టీ జనాభా అధికంగా ఉన్న జిల్లాలలో ఎస్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు లేకపోవడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్టీ రిజర్వేషన్‌ జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఏజెన్సీ ప్రాంత హక్కులు కాలరాయకుండా ప్రజా ప్రభుత్వం చూడాలని కోరారు. జీవో 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత విద్య, ఎంఎడ్‌ వెసులుబాటు అవకాశం కల్పించాలన్నారు. ఇకముందు ఇచ్చే ఉపాధ్యాయ పదోన్నతులు టెట్‌ ఆధారంగానే ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఈసమావేశంలో జిల్లా నూతన కమిటి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా గౌరవ సలహాదారునిగా భూక్యా బాబునాయక్‌, జిల్లా గౌరవ అధ్యక్షులుగా గుగులోతు లక్ష్మణ్‌ రావు, జిల్లా అధ్యక్షులుగా అజ్మీర రూప్లానాయక్‌, ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్‌నాయక్‌, జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా బానోతు బిక్కు నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సహ అధ్యక్షులుగా కిరణ్‌సింగ్‌ రాథోడ్‌, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆంగోతు ధర్మ నాయక్‌, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుగులోతు వసంత, కోశాధికారిగా బాధావత్‌ రాంబాబు తదితరులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ గుగులోతు రవీందర్‌, శ్రీకాంత్‌, బానోతు రవీందర్‌, మంగీలాల్‌, తావు, అజ్మీరా వీరు నాయక్‌, గుగులోత్‌ హరి నాయక్‌, రాంజీ, లక్ష్మి, లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షురాలి అండతో అభివృద్ధి చేస్తా

- వ్యవసాయ మార్కెట్‌ కమిటీ మాజీ డైరెక్టర్‌ వీరగాని మల్లేష్‌గౌడ్‌

నవతెలంగాణ-నెల్లికుదురు



బీఆర్‌ఎస్‌ పార్టీ మహబూ బాబాద్‌ జిల్లా అధ్యక్షురాలు మా లోతు కవిత అండతో నెల్లికు దురు పట్టణ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తొర్రూరు వ్యవసాయ మార్కెట్‌ మాజీ డైరెక్టర్‌, తెలంగాణ ఉద్యమ నాయ కుడు వీరగాని మల్లేష్‌ గౌడ్‌ అన్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌ లోని తన నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకుని కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు పట్టణ గ్రామ సర్పంచ్‌గా పోటీలో ఉంటున్నానని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలని కలుస్తున్నానని, అందరి అండదండలు నాకు ఉంటుందని ఈసందర్భంగా తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: సీఐ

నవతెలంగాణ-బయ్యారం:



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గార్ల-బయ్యారం సీఐ భూక్య రవికుమార్‌ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌ (బాలుర) ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పోలీస్‌ శాఖ ఆధ్వర్యంలో క్రీడ సామాగ్రిని సీఐ రవి కుమార్‌, ఎస్సై తిరుపతిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తమ వంతుగా పోలీస్‌ శాఖ ద్వారా సహాయసహకారాలు అందజేస్తామని తెలియజేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని వారి తల్లితండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటాంన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయంను శ్రీలంక టూర్ ఆపరేటర్ల సందర్శన



నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శుక్రవారం శ్రీలంక దేశానికి చెందిన 15 మంది టూర్ ఆపరేటర్లు సందర్శించారు. శ్రీలంక ఎయిర్లైన్స్, తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన నాగార్జునసాగర్, నేలకొండపల్లి, బుద్ధవనం, తరంగల్ కోట, భద్రకాళి, వేయి స్తంభాలు రామప్ప గుడి, లక్నవరం, హైదరాబాదులోని పర్యాటక ప్రదేశాలను వారం రోజులపాటు శ్రీలంక టూర్ ఆపరేటర్లు సందర్శిస్తున్నారు. ఈఈ పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయం సం దర్శించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ పూజలు చేశారు. ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిజం అధికారులు సాయి రామ్, శ్రీనాథ్, తదితరులు ఉన్నారు.

పరిమితికి మించి అక్రమ మట్టి తవ్వకాలు

తాసిల్దార్‌కు అఖిలపక్షం వినతి



నవతెలంగాణ-వాజేడు

పరిమితికి మించి అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్నారని, చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం వాజేడు మండలం అఖిలపక్షం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు కు వినతి పత్రం అందజేశారు. వాజేడు మండలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తవ్వకాలు చేపట్టకుండా జియో కోఆర్డినేట్స్ పరిధి దాటి అక్రమ మైనింగ్ పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ మండలానికి సంబంధించిన సంపదను పక్క మండలానికి తరలిస్తున్నారని, వెంటనే గుత్తేదారుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅఖిలపక్ష నాయకులు విక్రాంత్, పెనుమల్ల కృష్ణారెడ్డి, కొప్పుల రఘుపతి, జెజ్జరీ దామోదర్, దుగ్గిల దేవయ్య పాల్గొన్నారు.

ఎరువు భారం రూ.2కోట్లు !?

ఆందోళనలో మండల రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వాణిజ్య పంటలకు తెగుళ్లతో నానాపాట్లు పడుతున్న రైతులకు ఎరువుల ధరలు గుదిబండగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంతో పెట్టుబడి భారం తగ్గుతుందనుకుంటే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే పలు మార్లు ఎరువుల ధరలు పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ ధరలను పెంచడం రైతుల్లో కలవరం రేపుతోంది. ఏకంగా బస్తాపై రూ.100కు పైగా ధరలు పెరగడంతో మండలంపై రూ.2కోట్లకు పైగా భారం పడుతోంది. కేంద్ర ప్రభుత్వం కేవలం యూరియా ధరలను నియంత్రిస్తుండగా రాయితీని భరిస్తోంది. భాస్వరం, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల ధరల నిర్ణయాన్ని తయారీ కంపెనీలకే వదిలేసింది.

మండలవ్యాప్తంగా ఏటా 4వేల హెక్టార్లలో పంటలు సాగవుతాయి. ఇందుకు 480 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయి. ఇందులో ఎక్కువగా యూరియా 280 మెట్రిక్ టన్నులు కాగా ఇతర ఎరువులు 200 మెట్రిక్ టన్నులు అవసరమవుతాయి. అన్ని ఎరువులకు కనిష్టంగా రూ.100 లెక్కకట్టినా ఏటా రూ.2కోట్ల భారం మండల రైతులపై పడుతుంది. గతంతో పోలిస్తే ధర ఎక్కువగా పెరగడంతో రైతులు వాడకాన్ని తగ్గించి తక్కువ ధర ఉన్న యూరియాపై మొగ్గుచూపారు. దీంతో పంటల సాగులో ఎరువుల సమతుల్యత దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



పాత ఎరువులకు కొత్త ధర...

ఎరువుల ధరలు పెరిగాయో లేదో వ్యాపారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. పాత బస్తాలను కూడా కొత్త ధరలకు విక్రయిస్తూ రైతులను పిండేస్తున్నారు. వాస్తవానికి పాత స్టాక్ ను పాత ధరకే విక్రయించాలనేది నిబంధన ఎక్కడా అమలవడం లేదు. అధికారులతో ఉన్న మామూలు సంబంధాలతో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారులు ధరలు పెరిగినప్పుడు కొత్త స్టాకంటూ కొత్త రాగం పాడుతున్నారు. వరి,పత్తి,మిర్చి పంటలు సాగవగా సదరు పంటలకు డీఏపీ, యూరియా వాడకం ఎక్కువ. ఇదే అదునుగా కొన్ని ఎరు వుల కంపెనీలు డీఏపీ, యూరియాకు దుబ్బు గుళికలు, నానో యూరియా, పొటాష్ వంటి పోషకాలను లింకు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రిటైల్ డీలర్లు ఆరోపిస్తున్నారు. కాగా ఎరువుల బస్తాకు ఇతర బస్తాకు లింకు పెడితే సహించేదిలేదని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

కాగా మండలంలో ఈ యాసంగిలో వరి 6వేల 500 ఎకరాలు, ఇతర పంటలు 5వేల500 ఎకరాలు, ఇందులో అధికంగా పత్తి, మిర్చి పంట సాగు అవుతోంది. వీటికి గాను 240 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయి. ఇందులో ఎక్కువగా యూరియా140మెట్రిక్ టన్నులు కాగా ఇతరవి 100 మెట్రిక్ టన్నులు అవసరమవుతాయి. ఈ క్రమంలో కాంప్లెక్స్ ఎరువులకు బస్తాకు పోషకాలను బట్టి రూ.100 పెంచుతున్నట్టు కంపెనీలు ప్రకటించాయి. దాదాపు రూ.కోటి భారం ఈ యాసంగిలో రైతులపై పడనుంది.

ధర తగ్గించాలి : దుర్గయ్య, రైతు, తాడిచెర్ల

ఎండనక, వాననక కష్టపడే రైతుల విషయంలో ఉదారతతో వ్యవహరించాలసింది, పోయి ఇష్టారీతిన ధరలు పెంచడం విడ్డురం. తక్షణమే ప్రభుత్వం స్పందించి కాంప్లెక్స్ ఎరువుల ధరలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి.లేదంటే రైతులు ఇంకా భారం మోయాల్సి వస్తోంది.

బస్తాకు నాలుగేళ్ళలో పెరిగిన ధరలు ఇలా..

ఎరువు	2021	2025
డిఎపి	1.250	1.350
పోటాష్	1.000	1.500
28.28.0	1.500	1.700
10.28.28	1.500	1.470
20.20.0.13	1.150	1.200
14.35.14	1.500	1.800
ఎంవోపి	1.400	1.500

ఆరోగ్యవంతమైన పిల్లలను అందించే బాధ్యత అందరిది

అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు



ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందిం చే బాధ్యత అందరిపై ఉందని అడిషనల్ కలెక్టర్ రెవె న్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో, జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసం దర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖను, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ఎస్సీడీఎస్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని ఫిబ్రవరి 10న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ పిల్లలందరికి అల్బెం డజోల్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. అంగన్వాడి, ఇంటర్మీడియట్ పాఠశాలలలో మొత్తం ములుగు జిల్లాలో ఒకటి (1టి19)నుండి 19 సంవత్సరాల లోపు 73,244 పిల్లలు ఉన్నారని అన్నారు. మీరందరికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం ఆఫీ సర్ రణధీర్ మాట్లాడుతూ పిల్లల వయస్సును బట్టి అల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డిఓ) వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణసంపత్ రావు, దుర్గారావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో జాతర పనులను పూర్తి చేయాలి

ఆర్డీవో నేత వెంకటేష్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కొండాయి, దొడ్ల ప్రాంతాల్లో జరిగే మినీ జాతర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్డీఓ నేత వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయిలోని గోవిందరాజుల గుడిలో ఆర్డీఓ, డీడీ పోచం కలిసి పూజలు చేశారు. అనంతరం జాతర జరిగే ప్రాంతాలను, భక్తులు ఎంత మంది వస్తారని సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రహారి, షెడ్డు, తాగునీటి వసతి, విద్యుత్ పనులను సకాలంలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. రోడ్డుపై ఎక్కడ కూడా గుంతలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ జగదీష్, ఎంపీఓ కుమార్, ఎస్ఓ రాజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సతీష్, గోవిందరాజుల పూజారి దబ్బగట్ల గోవర్ధన్, రాజారాం, రఘు తదితరులు పాల్గొన్నారు.





భక్తులకు అందుబాటులో రెండు 108 అంబులెన్సులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం పండగను పురస్కరించుకొని మూడు రోజులపాటు అత్యవసర సేవల కొరకు భక్తులకు అందుబాటులో రెండు 108 అంబులెన్స ఏర్పాటు చేసినట్టు జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ శుక్రవారం తెలిపారు. ఒకటి టెంపుల్ దగ్గర, మరొకటి పీహెచ్‌సీ వద్ద ఉంటుందన్నారు. మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో కూడా అందుబాటులో మరో 108 అంబులెన్స్ ఉంటుందన్నారు. ఈ అత్యవసర సేవలను కాలేశ్వరం పరిసర చుట్టుపక్కల ప్రజలందరూ, భక్తులందరూ ఎటువంటి ఎమర్జెన్సీ అయినా 108 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఈ అత్యవసర సేవలను వినియోగించుకోవాలని అనానరు. 108 స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్, శీలపక రాజు పైలెట్ సంపత్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మహదేవపూర్


మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి పరిధి మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని ఆరోగ్య ఆయుష్మాన్ భారత్ మందిర్‌లో ఫిబ్రవరి 10న జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో, పలిమెల మండలంలోని నీలంపల్లి, పలిమెల, పంకెన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధి పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడి టీచర్లకు, పంకెన ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ట్రైనింగ్, అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. పలిమెల ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి హాజరై అవగాహన కల్పించారు. పిల్లలకు తప్పని సరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ లక్ష్మి, బ్యూలా పద్మ లావణ్య శ్రీలత, ఏఎన్ఎంలు ప్రధానోపా ధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

జెడ్‌పిఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మహదేవపూర్

దేశవ్యాప్తంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి విద్యా సంవత్సరం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహిస్తున్నది. ఈ విద్యా సంవత్సరంలో(2024-2025) మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాల నుండి ఎనిమిదవ తరగతి వసంత అనుజ్ఞ, నారిశెట్టి అక్షిత ఎనిమిదవ తరగతి ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత మాట్లాడుతూ.. క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమిస్తే విద్యార్థులు విజయాలను సాధించడం కష్టం కాదన్నారు. విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా ఉపాధ్యాయులు ఎం మధు సుధారాణి, సరితా దేవి, ఓలిపాషా శ్రీనివాస్, వసుధప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, ఫర్జానా, కౌసర్, షాహిదా, బేగం ప్రసూన పూర్ణిమ, దీపిక, ఆంజనేయులు, సిబ్బంది అభినందించారు.


VASANTHA ANUGNA


NARISHETTI AKSHITHA

మేడారం ఇంగ్లీష్ మీడియంలో లెర్నింగ్ ఈక్విలైజర్ ప్రోగ్రాం

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ట్రాన్సార్మ్ స్కూల్ సంస్థ ఆధ్వర్యంలో క్వాల్కం వారి ఆర్థిక సాయంతో మేడారం ఇంగ్లీష్ మీడి యం ప్రధానోపాధ్యాయులు సాయిబాబా ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థినిలకు జెండర్ పర్సెప్షన్ అండ్ లైఫ్ స్కిల్స్ పై పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు స్టెమ్ ఇన్నోవేషన్, లెర్నింగ్ సెంటర్ ద్వారా సామాజిక బాధ్యతలను నేర్చుకునేలా కృషి చేస్తారని అన్నారు. 6 మండలాలలో 20 పాఠశాలలను విద్యార్థులకు జండర్ ప్రాప్షన్ అండ్ లైఫ్ స్కిల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ట్రాన్స్‌ఫర్మ్ స్కూల్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె రమేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





నిరుపేద కుటుంబానికి అండగా జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల కేంద్రంలో లారీ యాక్సిడెంట్లో రెండు కాళ్ల కోల్పోయి హాస్పటల్లో చికిత్స పొందుతున్న నిరుపేద వ్యక్తికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. గురువారం కాటారం మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన తోట రవి పని నిమిత్తం బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్ లో అతని రెండు కాళ్లు నుజ్జు నుజ్జు కావడంతో అతనిని వెంటనే హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు అతని వైద్యానికి చాలా డబ్బులు ఖర్చవుతాయని చెప్పడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ బాధిత కుటుంబానికి భరోసా కల్పించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో అతనికి ఏదైనా షాపు పెట్టించి జీవనోపాధి కల్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చీమల రాజు, మాచర్ల రాజేందర్, గుడాల రమేష్,ఫౌండేషన్ యూత్ ఇన్చార్జి చింతకింది రాజు ఫౌండేషన్ డైరెక్టర్ శీలం అనిల్ పాల్గొన్నారు.



కోటగుళ్లలో విద్యార్థుల విజ్ఞానవిహారయాత్ర

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి మండలం నందిగామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా శుక్రవారం కోట గుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. ఆలయ నిర్మాణం శిల్ప సంపదపై అవగాహన కల్పించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ సందరేగా విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రాజకుమార్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సింగల్ విండో చైర్మన్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమనపెల్లి సరోజన-ప్రభాకర్ రెడ్డి కుమారుని పెళ్ళి శుక్రవారం మంచిర్యాల లో జరిగింది. వదు-వరులు అధీశ్వర్ రెడ్డి-అక్షయను మహాదేవపూర్ మండల పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆశీర్వదించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎనమండ్ర వామన్‌రావు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల కీర్తి రెడ్డి ఆశీర్వచనాలు

నవతెలంగాణ -టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామ వాస్తవ్యులు దుగ్యాల శ్రీనివాస్ రావు కూతురు రచన సందీప్ రావు గార్ల వివాహ మహోత్సవం సత్యం గార్డెన్స్ వరంగల్‌లో జరిగింది. ఆ వివాహ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు, బిక్కినేని సంపత్ రావు, కారింగుల స్వామి రావు, దుగ్యాల మధుకర్ రావు తదితరులున్నారు.

యముడిని తలిపిస్తున్న ఇసుక లారీలు..

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహదేవ్ పూర్ మండల కేంద్రంలో నడుస్తున్న ఇసుక లారీలను చూస్తుంటే యముడిని చూస్తున్నట్టు అనిపిస్తుందని టీఎంహెచ్చి పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ అన్నారు. మహదేవ్‌పూర్ ప్రెస్ క్లబ్ శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక లారీల వల్ల ప్రజలు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బయటికి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట ఏదో ఒక ప్రమాదం జరుగుతుందన్నారు. ఇలా జరగకుండా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గతం లో టీజీఎండిసి ఆధ్వర్యంలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో మహదేవ్ పూర్ గ్రామ యువకులు విధులు నిర్వహిస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టేవారన్నారు. గతం లో మాదిరిగానే గ్రామం యువకులను విధులలో పెట్టి టీజీఎండిసి శాఖ ఆధ్వర్యం లో ఇసుక లారీ ల వల్ల జరిగే ప్రమాదాలు అరికట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. మండల అధ్యక్షులు ముజాహిద్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు అహ్మద్ ఖాన్, కార్యదర్శి, కోశాది కారి, ఖమర్ పాషా పాల్గొన్నారు.



విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ మాజీ భద్రాచలం డివిజన్ నాయకులు గ్యానం వాసు

నవతెలంగాణ/వెంకటాపురం

మండల కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఎఫ్ఐ మాజీ భద్రాచలం డివిజన్ నాయకులు గ్యానం వాసు, ఏటూరునాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, పీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మండల వ్యాప్తంగా కనీసం మౌలిక సదుపాయాలు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10, 11న ఏటూర్‌నాగారంలో జరిగే ములుగు జిల్లా మహాసభలు విద్యార్థులు అంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా ఎస్ ఎఫ్ ఐ టేకుల శివశంకర్, మండల కార్యదర్శి బంటు చరణ్, ఉపాధ్యక్షులు శరత్ కుమార్, యోగి, సహాయ కార్యదర్శి వరుణ్ రత్నం, కమిటీ సభ్యులు కోయిల చరణ్, నిఖిల్, జోస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాతా రమాబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా 127 జయంతి వేడుకలు జరిపారు. అనంతరం ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను కొనసాగిస్తున్నాయని అన్నారు. దేశ ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, రిజర్వేషన్లు, వివిధ సంక్షేమ పథకాలు అన్ని రాజ్యాంగంలో ఉంచబడినవేనని చెప్పారు. రాజ్యాంగాన్ని భారత దేశానికి దిక్సూచి అని తెలిపారు. నేటి విద్యార్థులు అంబేద్కం జీవిత చరిత్ర తో పాటు భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని అన్నారు. మాతా రమాబాయి అంబేద్కర్‌ని ఉన్నత చదువులు చదివించి ప్రపంచ మేధావిని చేసిన ఘనత ఆమెదే అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది(లాయర్) గోదా భిక్షపతి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేనుకుంట్ల రాము, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కొండ్ర సారయ్య, అరకొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

లాయర్ పట్టా పొందిన భిక్షపతి సన్మానం

టేకుమట్ల : మండలంలోని రాఘవ రెడ్డిపేట గ్రామానికి చెందిన దళిత బిడ్డ గోదా బిక్షపతి లాయర్ పట్టా తీసుకున్న సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, ప్రజా సంఘాలు నాయకుల తో కలిసి ఘనంగా సన్మానం చేశారు.

అడవులు జీవవైవిద్యానికి నిలయాలు

బిట్స్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అడవులు జీవవైద్యానికి నిలయాలని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో పర్యావరణం - మన పరిరక్షణ అనే అంశంపై వ్యా సరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు చిత్తడి నేలలు వాటి ఉపయోగాలు అనే అంశం పై వ్యాసరచన పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ... చిత్తడి నేలలు నీరు నిరంతరం ఉండే ప్రదేశాలు. చెరువులు, కుంటలు, నదీ పరివాహక ప్రాంతాలని, ఈ చిత్తడి నేలలు మనకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని అన్నారు. వరదలను నియంత్రిస్తాయని, నీటిని నిలువ చేస్తాయని, నీటిని శుద్ధి చేస్తూ కాలుష్య కారకాలను తొలగిస్తాయని వివరించారు. చేపల పెంపకానికి అనువైనవి చిత్తడి నేలలని తెలియజేశారు. అటువంటి చిత్తడి నేలలు పరిరక్షించుకోవడానికి నీటిని వృధా చేయకుండా, కాలుష్యం తగ్గిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం రక్షించుకోవచ్చని తెలియజేశారు. చిత్తడి నేలలను పరిరక్షించుకోవడం వలన రాబోయే భవిష్యత్ తరాలవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలియజేశారు. వ్యాసరచన పోటీలు నిర్వహించిన తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
7
శనివారం ఫిబ్రవరి 8, 2025
www.navatelangana.com

ఎస్సీ వర్గీకరణకు బీసీ సంఘం పూర్తి మద్దతు

వలస శ్రీనివాస్ బీసీ సంఘ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ-తాడ్వాయి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నిర్వహిస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి పూర్తి మద్దతు తెలిపినట్లు, పద్మశాలి సంఘం రాష్ట్ర నేత, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు వలస శ్రీనివాస్ శుక్రవారం మండలంలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు వలస శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 7న రాష్ట్ర రాజధాని హైదరబాద్ లో జరగబోవు లక్షల డప్పులు వేలాది గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘం నేతత్వంలో పూర్తిగా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు తెలిపారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరించండి అని ఆదేశాలను కూడా జారీ చేసినప్పటికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల పేర్ల కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కాలయాపనతో జాప్యం చేయాలని చూస్తుందని జాప్యం పై షెడ్యూలు కులాలలోని షెడ్యూలు తెగలలోని అణగారిన బిడ్డలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వాలు కమీషన్ల ప్రకారంగా వర్గీకరణ న్యాయ సమ్మతం తేల్చి చెప్పినప్పటికీ కాలయాపనతో కల్లి బొల్లి మాటలతో కాలం వెళ్లదియాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని, ఇట్లాంటి చౌక బారు వేషాలు మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామంలో శనివారం మాజీ ఐపీసీబీఐ జాయింట్ డైరెక్టర్ జేడీ ఫౌండేషన్ చైర్మన్ జే డీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవితరెడ్డి చేతుల మీదుగా గ్రామానికి చెందిన మంద రేణుక ముదిరాజ్ చేపలు అమ్ముకునే షాపును ప్రారంభించనున్నట్లు జేడీ ఫౌండేషన్ టీమ్ వర్క్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అందరు సహకరించి కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

జాతీయస్థాయి క్రీడకు గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన ఎం. రుచిత (ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ) విద్యార్థిని రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ గేమ్‌లో గెలుపొంది జాతీయస్థాయి పోటీకి ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు. బీహార్‌లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10,11,12,13తేదీలలో జరగనున్నాయని తెలిపారు. పోటీకి ఎంపికైన రుచితను శుక్రవారం పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ అపర్ణ తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

'పీసా కమిటీ' తీర్మానం లేకుండానే పనులు

మేడారం మాజీ సర్పంచ్ గడ్డం సంధ్యారాణి

నవతెలంగాణ-తాడ్వాయి



ఆసియా ఖండంలోని అతి పెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మినీ మేడారం జాతరలో, పీసా కమిటీ తీర్మానం లేకుండానే పనులు నిర్వహిస్తున్నారని మేడారం మాజీ సర్పంచ్ గడ్డం సంధ్యారాణి విమర్శించారు. మేడారం పూర్తిగా 5వ షెడ్యూల్ ప్రాంతమని, ఈ ప్రాంతంలో 1/70, పీసా చట్టాల తీర్మానాల మేరకే అభివ ద్ధి పనులు నిర్వహించాలన్నారు. కానీ పిసా కమిటీ కి విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని మండిపడ్డారు. గిరిజనుల అభివ ద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి అక్రమార్కులకు చుట్టాలుగా మారాయి తప్ప, గిరిజనులకు ఎటువంటి మేలు జరగలేదన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గుబిరే ఉమాదేవి - సుధాకర్ రావు దంపతుల కుమార్తె ప్రీతి వివాహవేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతిరెడ్డి, మండల అధకార ప్రతినిధి లింగాల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు మోర్తాల శంకర్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్కెర రాజు, మాజీ ఎంపిటిసి మేకల సతీష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన మిర్చి పంటను మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటాకు కనీస మద్దతు ధరగా రూ. 25వేలు చెల్లించి కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు సమైక్య పెద్దార రమేష్ తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకువస్తే మార్కెట్ అధికారులు వ్యాపారులు కుమ్మక్కై రైతును దోపిడీ చేస్తూ నిండా ఉంచుతున్నారని అన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రైతుల పంటలను దోపిడీ చేయడానికి అడ్డగా మారిందన్నారు. వ్యాపారుల కనుసన్నల్లో మార్కెట్ వ్యవస్థ నడుస్తుందని వ్యాపారులందరూ సిండికేట్‌గా మారి వారి లాభాలను దృష్టిలో పెట్టుకొని పంటల ధర



నిర్ణయిస్తూ జెండా పాట పాడుతున్నారని అన్నారు. మార్కెట్లో కనీస వసతులు మెరుగుపరిచి మార్కెట్లో జరుగుతున్న దోపిడిని అరికట్టి శాస్త్రీయ పద్ధతిలో పంటల ధరలను నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి మెమోరండం సమర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్, తెలంగాణ రైతు సంఘం నాయకులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, ఎండి ఇస్మాయిల్, గోనె రామ్‌చందర్, ఓదెల రాజయ్య, హంసల్‌రెడ్డి, అయిత నగేష్, జక్కుల అశోక్, నర్సయ్య, ప్రభాకర్, గోవర్ధన్, గోపాల్‌రెడ్డి, మోహన్‌రావు, ఎల్లయ్య, నర్సయ్య, పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉపకులాలకు న్యాయం చేయాలి

జిల్లా గోసంగీ కుల జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్

ఎస్సి ఉప కులాలను గుర్తించినందుకు వర్గీకరణను స్వాగతిస్తున్నాం


నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ విధానం ద్వారా మమ్మల్ని మరింత వెనుకకు నెట్టి వేసి, మాకు తీవ్ర అన్యాయాన్ని, ఆవేదనను మిగిల్చిందనీ, మాల మాదిగ కుల లా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన గోసంగీ కులాన్ని కేవలం 23.351 జనాభాగా చూయించడం చాలా బాధాకరం జిల్లా గోసంగీ కుల జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 2011 లెక్కలు పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2024 లో కులగణన ఎందుకు చేశారనీ,బిసి లకు కొత్తలెక్కలు, ఎస్సి లకు పాత లెక్కలు ఎందుకు? జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కు అన్ని ఉపాకులాలలు మాల,మాదిగాలతో సంభందం లేకుండా ప్రత్యేక విభాగం లో ఉంచమని కోరమన్నారు. కానీ కమీషన్ అందుకు భిన్నంగా వ్యవహారించింది ఎవరి ప్రయోజనం కోసమని, ఉపాకులాలు మాల మాదిగల్తో సమానంగా పోటీ పడగలరా.... అటువంటప్పుడు వారితో ఎందుకు చేర్చారన్నారు.మా జానాభా ఆధారంగా మా వాటా ఇవ్వకుండా ఎందుకు మా గొంతు నొక్కారనీ, 2024 లెక్కలు ఎందుకు బహిర్గతం చేయలేదనీ ఆయన ప్రశ్నించారు.సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణంగా కమీషన్ నడుచుకుంటే... ఉద్యోగ, రాజకీయ రంగాలలో మా స్థిగతులను, వెనుక బాటు తనాన్ని ఎందుకు పరిగణన లోకి తీసుకోలేదనీ,ఎస్సి ఉపకులలకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,2024 జనాభా లెక్కల ప్రకారం మా గోసంగీ కులానికి న్యాయం చేయాలని ప్రభుత్వం కోరుతున్నమని, మాల మాదిగ లతో పోటీ పడే స్థితి కి ఇంకా ఉపకులలు ఎదగలేవని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

వివిధ రంగాలలో సేవలందించిన వారికి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మాజీ సింగిల్ విండో చైర్మన్ వామన్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో వివిధ రంగాలలో విశిష్టమైన వారికి సన్మానం చేశారు. పాత తాలూకా మహదేవపూర్ మండల కేంద్రంలో గత 30సంవత్సరాల నుండి గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ శశి ప్రైవేట్ స్కూల్ పెట్టి మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని గుర్తించి మంచి విద్యావంతులను చేసి వారి భవిష్యత్తుకు పునాదులు వేసిన గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ శశికి మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్‌రావు సన్మానం చేశారు. జడ్పీ గర్స్ హైస్కూల్ మహదేపూర్ ప్రధానోపాధ్యాయురాలు.సరిత



జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ బండం రాజురెడ్డి, పలిమెల గ్రామానికి చెందిన జ్యోతి అనే విద్యార్థిన ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానం చేశారు. పంతకాని రాజు బెస్ట్ ఫోటో గ్రాఫర్‌గా అవార్డు అందుకున్నందున సన్మానించారు. తాటికొండ లక్ష్మయ్య అనే రైతు సన్న వరి ధాన్యాన్ని అధిక దిగుబడి సాధించినందున, సలారుద్దీన్ ఉత్తమ రైతును సన్మానించారు. అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి రాతిరెడ్డి కొడుకులు ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత ఉద్యోగం చేస్తున్నారని వారికి కూడా సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు మాజీ ఎంపీపీ రాణి భాయి. మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ మైనార్టీ సెల్ అధ్యక్షులు గైయాజ్ ఖాన్ మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ వరప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారం అందించిన బన్సోడా రామారావు, అహంకారి ప్రభాకర్ జాడిగట్టయ్య అశోక్ సట్ల సత్యనారాయణలను సన్మానించారు.

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం నిరిపేదలందరికి సంక్షేమ పథకాలను అందజేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,చింతనెక్కొండ మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్ డిమాండ్ చేశారు. మండలంలోని చింతనెక్కొండలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి యేడాది దాటిన ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల,రేషన్ కార్డులు తదితర పథకాలను అమలు చేయడంలో వేగవంతం చేయాలని కోరారు. రుణమాఫీ కాని రైతులను గుర్తించి న్యాయం చేయాలని అన్నారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు బత్తిని దేవేందర్,పిల్లల రాములు, గురుబ్రహ్మ చారి,రాజారాం ఉన్నారు.

సంచార జాతి కుటుంబంపై దాడిని ఖండిస్తున్నం

సంచార జాతుల జిల్లా అధ్యక్షులు బానాల రాజ్‌కుమార్

నవతెలంగాణ-ములుగు



నిజామాబాద్ జిల్లా ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో వీడిసి పేరుతో కొందరు వ్యక్తులు సంచారజాతి కులాల్లో భాగమైన ఒక కులమైన ఓడ్ కులానికి చెందిన కుటుంబంపై దాడి చేసి తీవ్ర దుర్భాషలాడిన వ్యక్తులపై వారి విగ్రహాన్ని ట్రాక్ట ర్‌తో కూల్చి వేసిన వారిపై పోలీసులు తగు చర్య తీసుకోవాలని సంచార జాతుల జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సంచార జాతుల కులాల వారిని తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి వారిపై దాడి చేసిన వారిని పై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అసలే సంచారం చేస్తూ ఊరు ఊరు తిరుగుతూ జీవనం కొనసాగిస్తున్న మేము ఒక వద్ద గూడు చూసుకొని నివసిస్తున్నామనీ, అలాంటి మాకు ఒక వద్ద గూడు చూసుకుంటూ నివసిస్తున్న మాకు ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి ప్రభుత్వ అండదండలతో మా నివాసాలను కూల్చివేస్తూ మా పైన దాడి చేస్తూన్న కుడా మా పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఏ విధంగా ఉందో మా సంచార జాతులలో కూడా అత్యంత వెనుకబాటు అయిన మా సంచారజాతుల పైన కూడా అలాంటి ఒక చట్టాన్ని తీసుకురావాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఇకమీదట మా సంచార జాతి కులాలలో ఏ ఒక్కరి పైన ఏ ఒక్కరి ఇంటి పైన దాడి జరిగిన కూడా మేము ఊరుకునేది లేదని, మూఇకపై ఇలాంటి దాడులు కానీ మా జాతి బిడ్డల పైన దుర్భాషలాడిన కానీ ప్రభుత్వం పట్టించుకోవాలనీ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | ఫిబ్రవరి 08 2025 | www.navatelangana.com

క్రీడలతోనే మానసిక ఉల్లాసం...

తహసీల్దార్ డి.సైదులు



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలోని ఆర్‌జేఆర్ఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి బ్లాక్ స్థాయి క్రీడలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఆఫీసర్ దొడ్డ సైదులు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడారంగంలో అత్యున్నత స్థాయిని చేరుకోవాలంటే మంచి నైపుణ్యం, శారీరక ధృఢత్వం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్పతి, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్‌నాయక్, ఉపాధ్యాయునిఉపాధ్యాయులు. వీరన్న, దేవేందర్, నరేందర్, సురేష్, రాజా, ఉపేందర్, ప్రియాంక, భార్గవి, అనిత, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై శివకుమార్‌కు ప్రతిష్టాత్మక ట్రోఫీ ప్రధానం..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ఫింగర్ ప్రింట్ యూనిట్ ఎస్సై శివకుమార్‌కి కేంద్ర స్థాయిలో ప్రతిష్టాత్మక ఖాన్ బహదూర్ అజీజ్‌హల్‌హక్ ట్రోఫీ దక్కింది. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా ఎస్సై శివకుమార్ ట్రోఫీ అందుకున్నారు. ఢిల్లీ లోని సెంట్రల్ ఫింగర్ ప్రింట్ బ్యూరో రాష్ట్రాలలోని ఫింగర్ ప్రింట్ బ్యూరోలో నియామకులైన పోలీస్ వారికి నిర్వహించే ఆల్ ఇండియా బోర్డు పరీక్షలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఈద శివకుమార్ ఎస్సై ప్రథమ స్థానంలో నిలిచారు. ఇందుకు గాను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలోని సీఎఫ్‌పీబీ జనవరి 30- 31వ తేదీల్లో నిర్వహించిన 25వ అఖిల భారత ఫింగర్ ప్రింట్ బ్యూరో నిర్దేశకుల సమావేశం సందర్భంగా ప్రతిష్టాత్మక ఖాన్ బహదూర్ అజీజ్‌హల్ హక్ ట్రోఫీనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్న నిత్యానంద రాయ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఆలిండియా బోర్డు పరీక్షలో మొదటి స్థానంలో నిలిచినందుకు నేర పరిశోధన విభాగ డీజీపీ శిఖా గోయల్, రాష్ట్ర ఫింగర్ ప్రింట్ బ్యూరో డైరెక్టర్ ఎండీ తాతారావు, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాధ్ కేకన్ సబ్ ఇన్స్‌పెక్టర్లను అభినందించారు.

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి యాకయ్య

నవతెలంగాణ-తొర్రూరు

ఆరుగాలం కష్టపడుతున్న రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకోపోతే సరైన రేటు లభించడం లేదని అఖిలభారత ఐక్య రైతు సంఘం (కేఐయూకేఎస్) తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. సంఘం డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల రాములు అధ్యక్షత వహించగా యాకయ్య మాట్లాడారు. మిర్చి రైతులకు సరైన మద్దతు ధర లభించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన మిర్చి రైతులకు తగు న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య, దొడ్డ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల:

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నిక లకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) మండల కార్యదర్శి జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 20వ తేదీన హైదరాబాద్‌లో జరిగే అందోళన ను విజయవంతం చేయాలని, మండలంలోని ముత్తితండా గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ఇస్లావత్ రాందాస్, ధనలక్ష్మి, కౌసల్య, బిచ్చ, భాస్కర్, దుర్గేష్, వర్ష నవత, శ్రావణి, జోత్స్న, గీతా తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆశ్రమ పాఠశాలలో..

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో . 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించిన వారందరూ చక్కగా బోధించారు. వస్త్ర ధారణలతో ఉపాధ్యాయులై పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలిగా ఆంగోతు అంజలి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అమత, పీవోగా వైశాలి, డీడీ అశ్విత, టీటీడీవోగా బి.సింధు, ఏసీఎంవోగా సంధ్యలు వ్యవహ రించారు. ఈకార్యక్రమంలో పాఠశాల పీజీ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ లలితకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, పుష్పలత, అనురాధ, అమృత, లక్ష్మి, జానయ్య, సంపత్ కుమార్, ఉపాధ్యాయులు కృష్ణ, తిరుపతిలు పాల్గొన్నారు.

విద్య రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా 4వ మహాసభలు

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు విమర్శించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీతారామయ్య ఏచూరినగర్ ప్రాంగణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాలుగో మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈసందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.8500 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఉన్నా సరే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని లిమండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, జిల్లా కో-కన్వీనర్లు సూర్యప్రకాష్, జ్యోతిబసు జిల్లా నాయకులు సింహాద్రి పవన్, మౌలానా, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని, చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్‌లో శుక్రవారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పీఎస్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంధ మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యమని తెలిపారు. కళాశాలలో , బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడినా, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలు, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈఅవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సదానందం, అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీపై అవగాహన సదస్సు,

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో కమర్షియల్ పౌల్ట్రీ రైతులకు శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. మహారాష్ట్రలో కోళ్ళ ఫారంలలో కోళ్ళు చనిపోతునందున ఏలియన్ ఇన్ యంజా (బర్డ్‌ఫ్లూ)లపై రైతులకు అవ గాహన సదస్సు నిర్వహించాలని సంచాలకులు, పశువైద్య సదస్సులు ఏర్పాటు చేయవలసిందిగా పశుసంర్ధక శాఖా ఆదేశాల ప్రకారం ఈజిల్లాలో సదస్సును ఏర్పాటు చేశారు. ఈసదస్సులో రైతులకు ఇన్‌ఏలియన్ ఇన్ యంజా (బర్ట్ ఫ్లూ) ల వ్యాప్తిపై తీసుకోవలసిన జీవ రక్షణ బాధ్యతల గురించి జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాశాధికారి డాక్టర్ బి.కిరణ్ కుమార్ విపులంగా అవగాహన కల్పించారు. ఈకా ర్యక్రమంలో 17 మంది కమర్షియల్ పౌల్ట్రీ రైతులు సదస్సులో పాల్గొన్నారు.





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రమీల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. లేబర్ రూం, వ్యాక్సినేషన్ భద్రత ఐ ఎల్ఆర్‌లు పరిశీలించారు. ఈతనిఖీల్లో హెచ్ఈ గీత, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి.రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా

వెంకటరాజయ్య నామినేషన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రొఫెసర్ వెంకటరాజయ్య సోమవారం నామినేషన్ వేయనున్నట్లు ఆయన ప్రతినిధి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, మానవతవాది రైతు బిడ్డ ప్రొఫెసర్ వెంకట రాజయ్య సోమవారం నల్గొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారని తెలిపారు.

కాటమయ్యపండుగ

సంబరాలు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం పరిధిలోని కాటమయ్య పండుగను పురస్కరించుకొని మొదటి రోజు కంఠ మహేశ్వర స్వామికి శుక్రవారం మరిపెడ గౌడ్స్ జలాభిషేకం చేశారు. గౌడ కులస్తులు కుటుంబ సమేతంగా ఆడపడుచులతో కొత్త బిందెలతో కాటమహేశ్వరి స్వామికి జలాభిషేకంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గౌడ కులస్తులందరూ కుటుంబ సభ్యులు, ఆడబిడ్డలు పాల్గొన్నారు.

పలు వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని పలు వివాహ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు . అయోధ్య పురం గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడి పూజా శంకర్ కుమార్తె వివాహ వేడుకలలో, గూడూరు కలకత్తాతండా టిఆర్ఎస్ మండల నాయకుడు వాంకుడోతు కటార్ సింగ్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. మచ్చర్ల గ్రామంలోని రేగడితండా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు రవికుమార్ తండ్రి ఇటీవల మృతిచెందగా వారి దశదినకర్మ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాద్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, మాజీ ఎంపీ సీతారాంనాయక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బానోతు సుజాత, మోతీలాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్‌రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్‌సీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో గిరిజన రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మిర్చి కి పెట్టుబడిన పెట్టుబడి గిట్టుబాటు కాక ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రి ఖర్చులు పెరిగిపోయి రూ.ఏడు లక్షల అప్పు తీర్చే మార్గం లేక కురవి మండలం తులస్యా తండా గ్రామ పంచాయతీ శివారు హెూమ్లా తండాకు చెందిన చెందిన మిర్చి యువ రైతు బానోతు బాలకిషన్ (36) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. మృతునికి భార్య జాను, కుమారుడు సంజయ్, కుమార్తె సంకీర్తనలు ఉన్నారు. కురవి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.